అరువేటీలు ఐ. జి. 0—1—6

గోలకొండ పత్రిక

100538

తెలంగాణము నుండి వెలువడు ఏకైక జాతీయ దినపత్రిక

హైదరాబాద్ 10-4-55 ఆదివారం

స్థాపితము 1925 రిజిస్టర్డ్ H నెం. 45 | సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఎ. | సంపుటము 8 సంచిక 80

దొంగవద్ద దొంగతనం

హైదరాబాద్, ఏప్రిల్ 9

ఒక దొంగ మరొక దొంగవద్ద జేబుదొంగతనం చేసి ఇప్పుడు విచారణలో ఉన్నాడు. సికింద్రాబాద్ పోలీసువారి సంరక్షణలో జైలుకు కొనిపోతుండగా నిన్న యీ సంఘటన జరిగింది.

ప్రక్కనున్నవాని జేబులో కొన్ని నాణెము లుండటంచే ఆశ కల్గించబడి ఆ జేబులో చేతిని పెట్టాడు. వెంటనే చాలమంది చేతులు అతనివైపు చేసినవి. ప్రక్కనున్న దొంగల దెబ్బలకుండి పోలీసువారు అతడిని కాపాడినారు. కాని అతడు జేబుదొంగతనం నేరంపై మరో సారి విచారింపబడుతున్నాడు.

తల్లులందఱు తెలిసికొనవలసినది

ఇన్‌ఫెంటోజన్

పసిబిడ్డలను సంతోషముగానుంచును.

HYDERABAD CHEMICAL & PHARMACEUTICAL WORKS LTD. HYDERABAD-DECCAN

రాష్ట్రనాయకుల్లో విభేదాలు తొలగగలవని శ్రీనాయర్ విశ్వాసం

దేశంలో దోపిడీ చర్యలు

యు.పి. బిహార్‌లలో అత్యధికం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9

నేడు లోకసభలో డిప్యూటీ హోం మంత్రి ఎమ్.ఎస్. ద్వివేది ప్రాతయూలంగా ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ 1953-54లో భారతదేశమందు మొత్తం 5487 దోపిడీలు జరిగినవని అన్నారు. ఈ దోపిడీలలో 501 మంది చంపబడినారు. 1909 గాయపరచబడినారు. దోచుకొనిన లేక నష్టపరచబడిన ఆస్తి రు. 81 లక్షలకు ఉంటుంది. పోలీసులకు దొంగలకు జరిగిన ఘర్షణలలో 250 మంది చనిపోయారు, 286 మంది గాయపడినారు. పోలీసులలో ఈఘర్షణలందు 44 మంది మరణించడం 101 మంది గాయపడటం జరిగినవి.

దోపిడీలు ఎక్కువగా ఉన్న రాష్ట్రాలు బొంబాయి 577, సౌరాష్ట్ర 244, హైదరాబాద్ 344, అస్సాం 350, యు. పి. బిహార్‌లలో ఎక్కువగా దోపిడీలు జరిగినవి. బిహార్‌లో పిడిపడ్డ సంఖ్య 1592, యు. పి. లో 990, యు.పి లో 54 మంది దోపిడీదారులు చంపబడినారు. 133 మంది గాయపరచబడినారు.

ఈ దోపిడీల దర్యాప్తు నిరోధించు ఉద్దేశాన్ని అంతర్ రాష్ట్రీయ పోలీసు బలగాలు ఉన్నవని, కేరాలలో దోపిడీ [illegible] ప్రభుత్వం [illegible] చేస్తున్నదని శ్రీ [illegible] (యు.పి-ఐ)

పిఫ్టీన్ ఒక్కటోప్రధాని నర్దార్ నైమ్

సోమవారంనాడు ఢిల్లీకి రాక

న్యూఢిల్లీ ఏప్రిల్ 9

అఫ్గానిస్థాన్ ఉపప్రధాని విదేశాంగమంత్రి అగు సర్దార్ మహమ్మద్ నైమ్ ప్రధాని నెహ్రూతో సంప్రదింపులు జరుపుటకు ఇక్కడికి సోమవారంనాడు వస్తున్నాడు. సర్దార్ నైమ్ భారతదేశంలో నాలుగురోజులు ఉండగలడు.

అఫ్గాన్ మంత్రి రాక సందర్భంలో విస్తృతమైన కార్యక్రమం ఏర్పరచబడినది. వీరు రాష్ట్రపతి భవనములో విశిష్ట అతిథిగా ఉంటారు. 12 వ తేదీ ఉదయం సర్దార్ నైమ్ భారత అధ్యక్షులు ఉపాధ్యక్షులు మంత్రులతో సంప్రదింపులు జరుపుతారు. ఇంకా వీరు పార్లమెంటు రెండుసభలను దర్శించి విదేశాంగ వ్యవహారాల మంత్రి జాఫర్ సయ్యద్ మహమూద్ విద్యాశాఖామంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్‌లు కలుస్తారు. ఏప్రిల్ 13 వ తేదీన వీరి గౌరవార్థం విందు సమ్మేళనం ఏర్పరచబడినది. సర్దార్ నైమ్ ఆగ్రా, జాతీయ భారతీయ ప్రయోగశాలలను జామియా మిలియా, లాల్ ఖిల్లా, వ్యవసాయ పరిశోధనశాలను చూస్తారు. భారత అధ్యక్షులు వీరికి 14 వ తేదీన విందు చేస్తారు. వీరు ఢిల్లీనుండి 15 వ తేదీన వెళ్ళిపోతారు.



"ఇవి పూర్తిగా 'సెంటిమెంటల్' విభేదాలే"

అన్ని విషయాలపైన, అన్ని వర్గాలవారితో శ్రీ మాధవన్ నాయర్ సమగ్ర చర్చలు

హైదరాబాద్, ఏప్రిల్ 9

ఆదివారం ఉదయం తాను ఢిల్లీకిబయలుదేరి వెళ్ళేలోగానే హైద్రాబాద్ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాలు చక్కబడగలవని పి-సి-సి- మంత్రివర్గస్థాయిల్లో విభేదాలు తొలగే అవకాశం ఉన్నదనీ నేడు కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి శ్రీ మాధవమీనన్ నాయర్ ఆశాభావాన్ని వెల్లడించారు.

ప్రస్తుతంగల అభిప్రాయభేదాలు వ్యక్తిగతమైనవికావు. ఆశయాల ధర్మాలను గురించినవికావు. పూర్తి సెంటిమెంటల్ విలని శ్రీ నాయర్ అన్నారు.

శ్రీ మాధవన్ నాయర్ యీరాత్రి ప్రొద్దుపోయిన తర్వాతనైనా పరిముఖ్యమంత్రిని, పి-సి-సి- అధ్యక్షుని విడివిడిగానైనా అవసరమైతే సంయుక్తంగానైనా కలిసి క్షుణ్ణంగా మాట్లాడుతానని శెలవిచ్చారు. హైద్రాబాదులో తనపర్యటన గురించి శ్రీ నాయర్ కేంద్ర హోంమంత్రి శ్రీ పంత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఢేబర్‌లతో ఫోనుమీద మాట్లాడారుకూడా శ్రీ నాయర్ నిన్న ఉదయం ఇక్కడికి వచ్చినప్పటినుండి వివిధవర్గాలకు చెందిన దాదాపు 100 మంది కాంగ్రెస్ నాయకుల అభిప్రాయాలను విన్నారు

విభేదాల వివరాలు

తనచర్చలను గురించి చెబుతూ శ్రీ నాయర్ ఇలా వివరించారు.

పి-సి-సి- అధ్యక్షుడు ఎన్నిక తర్వాత తనవిధి నిర్వహణకై అధ్యక్షుడు తనకు అనుకున్నంతగా సహకారం లభించడంలేదని భావించారు. ముఖ్యంగా అధ్యక్షఎన్నిక సమయంలో జరిగిన విస్తృత ప్రచారభరితమే యిది. ఎన్నికసమయంలో రెండుపక్షాలున్నాయి. ఎన్నికతర్వాత కూడా ఆపక్షాలు అలాగేకొనసాగడం జరిగింది. పరిస్థితి కొనసాగుతుంటాలంటే కేంద్రం నుండి సహాయం రావాలని రెండు పక్షాలవారు తలంచారు. అనంతరకాలక్రమేణా యీపక్షాలంతరించి సమైక్యకృషి సాగుతుందనిలేదని హైకమాండు భావించింది. కాని అలా జరుగలేదు కనుక నేను రావలసివచ్చింది. నేను ఇక్కడికివచ్చి నిన్న జిల్లాలనుండి అనేకమందితో వివిధవర్గాల వారితో సమాలోచిస్తున్నాను. నాకని ఇంకాపూర్తికాలేదు. అందుకే నా ప్రయాణం రేపటివరకూ వాయిదావేశాను. నా పర్యటనం లోపుగానే విభేదాలను పరిష్కరించవగల సమర్థులున్నారు. నాబట్టుకునాకు వ్యక్తిగతంగానైనా ఆశయాలవాల విషయంలోగాని యిక్కడి విభేదాలు సంబంధించినవేనని యిదివరకూ పూర్తిగా సెంటిమెంటల్ విభేదాలనే తోస్తున్నది.

నేడిక్కడికిరాగానే మంత్రివర్గాన్ని మార్చాలని అభిప్రాయపడుతున్నట్లు కొందరు తెలిపారు. తుదిమయమైనకూడ నేను శాసనసభ్యులు, మంత్రులు, తదితరులతో మాట్లాడుతున్నాను." విలేఖరులు ప్రశ్నలకు కూడా శ్రీ నాయర్ జవాబిచ్చారు.

ప్ర: సంస్థలో విభేదాలు తొలగిస్తే పరిపాలనా విషయంకంటే విభేదాలు తొలుగుతాయనుకుంటున్నారా?

జ: ఒకదాని పరిష్కారం రెండోదానిపై మాత్రమే ఆధారపడిలేదు కాని ఒకటి పరిష్కారమైతే రెండోది కూడా పరిష్కారమయ్యేందుకు వాతావరణ మేర్పడుతుంది.

ప్ర: మంత్రివర్గంమీద విశ్వాస రాహిత్య తీర్మానం రేపడుతున్నదట నిజమా?

జ: ఫలానాతేదీకి విశ్వాసరాహిత్య తీర్మానం రేపడగలదని ఎవ్వరూ అనడం లేదు. కచ్చితంగా పరిష్కారమార్గం లభిస్తుందనే నా ఆశ.

ప్ర: ముఖ్యమంత్రిరాదుకృష్ణరావు గారి నాయకత్వానికి ప్రతికూలంగా కుతంత్రాల ఉద్యమాన్ని ఎవరు ప్రారంభించారు?

జ: నేను ప్రారంభించానని చెప్పడానికి ఎవరూ సంసిద్ధంగా లేరు. అయినా నేను ఊహించి చెప్పడం సాహసమౌతుంది.

ప్ర: ఒకవేళ పరిష్కారం సాధ్యపడకపోతే ఏం చేస్తారు?

జ: అపరిస్థితి వచ్చినప్పుడాలో దింతబడుతుంది.

ప్ర: ఉన్న విభేదాలు 'సెంటిమెంటల్' అన్నారు. అంటే ఏమిటి?

జ: ఒకరుఒకవద్దకిసరుగుపరిచి విశ్వాసరహితులుంటారు. ఆ పద్ధతిని వదిలి ఇవతలకు రావడానికి సంకోచపడే మనిషి తత్వాన్నే నేను 'సెంటిమెంటల్' అని అన్నాను.

నాయకులతో శ్రీ నాయర్ చర్చలు

నేటి ఉదయం శ్రీ నాయర్‌కు 35 మంది కాంగ్రెసువాదులు కలిశారు. వారిలో మాజీమంత్రి శ్రీ పొల్చంద్ గాంధి, నిజాంబాద్ మేయర్ శ్రీ ఎస్. ఆర్. వెంకటేశం, ఉపమంత్రి శ్రీ శంకరదేవ్, శ్రీ యం. లు వి. తాతాచార్, వెంకటరావు జాధవ్, కొత్తూరి నీతయ్యగుప్త, వి. భాస్కరరావు, జి. ఎస్. రెడ్డి, జి. జాయగ్రీవాచారి, వి. గోపాలరెడ్డి, డి. హనుమంతరావు, జి. రాములింగం, సైకాండ్, మహబూబ్ దీన్‌ఖాన్, లక్ష్మీనివాస్ గౌరీవాల్, సుబ్హాన్ అలీ మూసాలి, అహ్మద్ అలీఖాన్, విఠల్‌రెడ్డి, ఘోస్సాకర్, శ్రీమతి శాంతాబాయి మున్నారు.

శ్రీ నాయర్ నిన్న ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావు, హోంమంత్రి బిందూ, రెవిన్యూమంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కె. వి. నరసింగరావు, పి. సి. సి. ప్రధాన కార్యదర్శులు శ్రీ రాజాసాహెబ్ సావనీకర్, ఎస్. చెన్నారెడ్డి, మాజీ మంత్రులు వి. వి. రాజు, దేవీసింగ్ చౌహాన్, అన్నారావు గణముఖ, పి. సి. సి. మాజీ అధ్యక్షులు శ్రీ పల్లప్పకొల్లూరు, మాజీ కార్యదర్శి శ్రీ జనార్దనరావు దేశాయి గారిలను కలసి చర్చలు జరిపారు.

ఈ సాయంత్రము శ్రీ నాయర్ శ్రీమతి కె. జి. బిందూ, పల్లప్ప కొల్లూరు, జనార్దనరావు దేశాయి, వి. వి. రాజు, బాణుదేవనాయక్, పి. పుల్లారెడ్డి మున్నగువారితో కలిసి మాట్లాడారు.

ఈ కాంగ్రెసు నాయకులందరూ శ్రీ నరసింగరావుగారు కాంగ్రెసు అధ్యక్షులుగా ఎన్నికైనకరువాత పెచ్చుపెరిగిన వరస్పర విభేదాలను శ్రీ నాయర్‌కు వివరించారు. పి. సి. సి. కార్యవర్గంలో ముఖ్యమంత్రి, మాజీ పి. సి. సి. అధ్యక్షులు పల్లప్పకొల్లూరు చేరకపోవడం, ఎన్నికల త్రిబ్యునల్ ఏర్పాటు, ఖమ్మం ప్రతినిధుల ఎన్నిక, మంత్రివర్గంలో మార్పుల ప్రతిపాదన, కాంగ్రెసుపార్టీ నాయకత్వంపై సవాలుచేసే సంతకాల ఉద్యమం తదితర పరిస్థితిగత విషయాలు ఈ చర్చలలో వచ్చినవి.

శ్రీ నాయర్ వ్యక్తిగతంగా ప్రతి కాంగ్రెసువారి అభిప్రాయాన్ని గమనించి వివిధవర్గాలకు చెందిన కాంగ్రెసువాదులలోని విభేదాల ప్రకృతిని గమనించడానికి ప్రయత్నిస్తున్నారు.

పూర్వరంగం

ప్రదేశ్ కాంగ్రెసులో విశ్వసనీయత సాధించడానికి ఆవడి కాంగ్రెసు మహాసభ సందర్భంలో ప్రయత్నాలు జరిగినవి. ఇరువురు ప్రధాన కార్యకర్తలలో ఒకరు ఓడిపోయిన శ్రీ పల్లప్ప కొల్లూరుగారికి అనుకూలురు అయిన పట్టు చేయాలని ప్రయత్నాలు జరిగినవి. కాని అధ్యక్షులు శ్రీ నరసింగరావుగారు యిప్పటికే పదవిలోనున్న ఈ యిరువురు కార్యకర్తల్ని తొలగించడానికి నిరాకరించారు. ఈ యిరువురూ శ్రీ రాజాసాహెబ్ సావనీకర్, ఎస్. చెన్నారెడ్డి గారలు శ్రీ పల్లప్పకొల్లూరు అధ్యక్షులుగా ఉన్నప్పుడుకూడ ప్రధాన కార్యదర్శులుగా ఉన్నవారే.

అందువలన విభేదాలు మరింతగా పెరిగినవి. ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గ సమావేశాలకు పూర్తి సహకారం లభించడంలేదు. అవసరమైన మార్పులు చేయడంతో రెండువంతుల మెజారిటీ రావందున ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల త్రిబ్యునల్‌కు విర్పాటు చేయలేదు.

ఈలోగా కాంగ్రెసు వాదులలోని విభేదాలు ప్రభుత్వంపై ప్రభావాన్ని కనబరిచింది. శ్రీ నరసింగరావు గారిని అలవరిచేవారు మంత్రివర్గ పునర్నిర్మాణాన్ని కోరుకున్నారని వార్తలు స్థానిక ఉర్దూ దిన పత్రికలలో వెలువడినవి. ఈ వార్తలు పూర్తిగా ఖండింపబడలేదు. కాంగ్రెసు శాసనసభా పార్టీలోని 96 మందికి 36 మంది సభ్యులు యిప్పటికే మంత్రివర్గ పునర్నిర్మాణాన్ని కోరుతూ సంతకాలు చేశారు.

ఈ విషయాలన్నిటినీ శ్రీ మాధవన్ నాయర్ పరిశీలిస్తున్నారని, విభేదాలను సమన్వయపరచడానికి మార్గం కనుగొనబడగలదని భావించబడుతున్నది.

ఆంధ్రమంత్రివర్గ విస్తరణ ఆలోచనలో లేదు

కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి శ్రీ మాధవన్ నాయర్ వివరణ

హైదరాబాద్, ఏప్రిల్ 9

ఆంధ్ర మంత్రి విస్తరణమీదనుండి ఇంకా ఏమీ ఆలోచనలేదు లేదని అఖిలభారత కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి శ్రీ మాధవన్ నాయర్ యీరోజ గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

ఇటీవల పత్రికల్లో ఆంధ్రమంత్రివర్గ విస్తరణ యీనెలాఖరుకు జరుగగలదని ప్రచురింపబడిన వార్తపై అయన పైవిధంగా తెలిపారు. ఆంధ్రమంత్రివర్గాన్ని విస్తరించడానికి అనుకుంటుందనిలేదు గా ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ బి. గోపాలరెడ్డిగారు హైకమాండుకు కోరారని నిజమేనా అన్న ప్రశ్నకాయన కాదు ఢిల్లీనుండి యిక్కడికి బయలుదేరివచ్చిన పనుయందరకు అటువంటిదేమీ హైకమాండుకు చేరలేదని తెలియజేశారు.

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ యు. ఎన్. ఢేబర్ ఏప్రిల్ 22 నుండి ఏప్రిల్ 24 వరకు యీరాష్ట్రప్రదేశ్‌కు, ఏప్రిల్ 25 నుండి 28 వరకు తిరుకొచ్చిన్ ప్రదేశ్‌కు పర్యటించగలరని ఆయన ఢిల్లీనుండి 21వ తేదీన బయలుదేరి తిరిగి 28న చేరగలరని కూడా మాధవన్ నాయర్ అన్నారు. [ఎ-ఎన్ఎస్]

అజ్మీరు అసెంబ్లీ సభ్యుని అరెస్టు

అజ్మీర్, ఏప్రిల్ 9

అజ్మీర్ శాసనసభ ప్రతిపక్ష సభ్యుడు మేజర్ ఫతేసింగ్ రావల్ ఇక్కడికి 33 మైళ్ళ దూరంలోగల బేవార్‌లో అరెస్టు చేయబడినాడు. రాజస్థాన్ పోలీస్ అదేశాలను అనుసరించి ఇతని అరెస్టుజరిగినది. (యు. పి. ఐ)

జయపూర్‌లో రేడియో నిలయం

డా॥ కేస్కార్ చే ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9

కేంద్ర సమాచార రేడియోశాఖా మంత్రి డా॥ బి. వి. కేస్కార్ నేడు జయపూర్‌వద్ద ఆలిండియా రేడియో ప్రసారకేంద్రాన్ని ప్రారంభించడంతో రాజస్థాన్ రాష్ట్రానికి కూడా రేడియో ప్రసార సౌకర్యాలు లభించాయి.

ఆధునిక సాంకేతిక సౌకర్యాలతో అధునాతనపద్ధతులలో 1954 నవంబరు మాసంలో ప్రారంభమైన ఈ రేడియో స్టేషన్ నిర్మాణం దాదాపు మూడు లక్షలరూపాయల ఖర్చుతో ఇటీవలనే పూర్తయింది.

ఈ కేంద్రంలో ఉత్తర రాజస్థానికి చెందిన రిసీవరు, ఏరియల్‌లు రిసీవింగ్ కేంద్రం నెలకొల్పారు.

మద్రాసు కమ్యూనిస్టు ఎం. ఎల్. ఏ అరెస్టు

మద్రాసు, ఏప్రిల్ 9

మద్రాసు కమ్యూనిస్టు శాసనసభ్యుడు టి. సి. నారాయణ నంబియార్‌ను నగర పోలీసులు వారంటుపై నేడు అరెస్టు చేశారు. మలబార్‌లో కోడల్ గ్రామంలో 141 వ సెక్షన్ ధిక్కరించిన నేరంపై అసెంబ్లీ సెషన్ కొనసాగుతున్నందుకు యీ వారంటు చాలలోపాలుగా ఎదిరించింది. ఇప్పుడు అసెంబ్లీ సెషన్‌పూర్తి కావడం వల్ల అరెస్టుజరిగింది.

అసంతృప్తిమంచిదే, కాని పెర్తలలు వేయరాదు

విద్యార్థుల్లోని విపరీతవృత్తులను గూర్చి ప్రొ॥ హుమాయూన్ కబీర్ వివరణ

హైదరాబాద్, ఏప్రిల్ 9

"విద్యార్థుల్లో ప్రస్తుత స్థితిగతుల నమన్నరించి అసంతృప్తి విపరీత ప్రవృత్తులు కాన్పించడంనహజమే. అయినా యీ పరిస్థితి హద్దులు మీరి క్రమవ్యతిరేక ప్రవర్తనగా పరిణమించరాదు. మానవుని అభివృద్ధికి అసంతృప్తి అవసరమే. అంతమాత్రాన అది ఆందోళనల రూపం తాల్చకుండా ప్రయోజనకరంగా మారాలి." అని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో భారతదేశంలో కెల్ల ప్రథమంగా - ప్రపంచంలోకెల్ల అనవచ్చు - విద్యార్థుల విద్యాసామాజిక వాతావరణ పరిస్థితులను గురించి విర్పాటు చేయబడిన గోష్ఠిని ప్రారంభిస్తూ కేంద్ర విద్యాశాఖ కార్యదర్శి ప్రొ॥ హుమాయూన్ కబీర్ అన్నారు.

ఈ గోష్ఠికి ఛాన్సిలర్ శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారు అధ్యక్షత వహించారు. దేశంలోని విశ్వవిద్యాలయాలన్నింటినుండి ఒక్కొక్క ఉపన్యాసకుడు, ఒక్కొక్క విద్యార్థి ప్రతినిధులుగా వచ్చారు.

సైన్సుపురోగమనము, పెరుగుదల మార్పు, ఆర్థిక పరిస్థితులవల్ల యీనాటి ప్రపంచంలో సర్వసాధారణంగా మారిన అసంతృప్తిత్వం విద్యార్థుల్లో పెర్తలలు చేయకుండా వారి శక్తియుక్తులు విధ్వంసం కాకుండా ఉండాలంటే హృదయవిదారక స్థితిలో జీవిస్తున్న గ్రామస్తుల సమస్యలను పరిష్కరించడానికి విద్యార్థులను గ్రామాల్లో సేవ చేసేందుకు బంపాలని హుమాయూన్ కబీర్ అభిప్రాయపడ్డారు. అన్ని చెడులకు యిప్పటి విద్యావిధానాన్ని దూషించి లాభంలేదు. ఎంత విదేశీయమైనా మనందరం ఆ విద్యావిధానపు ఫలితాలమే. ఈ మనముమన్న స్థితిలోనే మనం పురోగమించాలి. భారతీయాధ్యాత్మిక ప్రభావం పాశ్చాత్యదేశాలపై ఎక్కువ అవుతున్నది. మనుష్యజీవితాన్ని ప్రతిష్టించేయన్నుకు వ్యష్టి స్వార్థాన్ని త్యాగంచేయాలన్న భారతీయ ప్రబోధం మనలను ఉత్తేజితులను గర్వితులను చేయాలి అని హుమాయూన్ కబీర్ ఉద్ఘాటించారు.

అధ్యక్షులు డా॥ రామకృష్ణారావుగారు మాట్లాడుతూ విద్యార్థులలో పెరుగుతున్న ప్రతి వ్యతిరేకతలకు రాజకీయార్థిక సాంఘిక సేవ్యంతుండి ఉంటుందని పెరుగ జరిగిన స్వాతంత్ర్యోద్యమం స్ఫూర్తి కూడా ఒక కారణము కావచ్చునని మనభవిష్యన్నిర్మిత లయిన విద్యార్థుల సమస్యలను సామూహికతతో ఆలోచించి పరిష్కరించాలని అన్నారు. విద్యార్థులపై ఉపాధ్యాయుల గురుత్వం ఈనాడు లేకపోవడం కూడా విద్యార్థుల ప్రస్తుతస్థితికి ముఖ్య కారణమని ఆయన అన్నారు. ఉపాధ్యాయులకి ఆర్థిక కష్టాలు లేకుండా సమాజంలో తగిన గౌరవస్థానంఏర్పడాలనీ, విద్యావిధానంలో నైతికఆధ్యాత్మికాదర్శాలు నుస్థిరంపబడాలనీ ముఖ్యమంత్రి అన్నారు.

వైస్ ఛాన్సలర్ డా॥ ఎస్. భగవంతం ప్రతినిధులను ఆహ్వానించారు. యు. పి. ఐ

కరాచీకి ఈజిప్టు ప్రధాని రాక

గంటసేపు ఉభయ ప్రధానుల మంతనాలు

కరాచీ, ఏప్రిల్ 9

ఈజిప్టు ప్రధాని కర్నల్ నాజీర్, దేశాంగమంత్రి మేజర్ సాలా సలీం విదేశాంగమంత్రి ఫాజీలు కాంతుండ్ కెప్టనూ ఈ సాయంత్రం కరాచీకి వచ్చారు.

విమానాశ్రయంలో ప్రధాని ముహమ్మదలీ ఇతరమంత్రులు వారి నాహ్వానించారు. గౌరవవందన స్వీకారానంతరం నాసిర్ గవర్నర్ జనరల్ భవనానికి వెళ్ళారు.

సాయంత్రం ముహమ్మదలీ గవర్నర్ జనరల్ భవనానికివెళ్ళి నాసిర్‌తో గంటసేపు మాట్లాడాడు. ఈరాత్రి అతడు ఇతర ఈజిప్టుమంత్రులు గవర్నర్ జనరల్ కావించిన గౌరవవిందులో పాల్గొన్నారు.

బ్రిటన్, ఫ్రాన్సులతో రష్యా ఒడంబడికల రద్దు

జర్మనీ పునరాయుధ ధారణపై పాశ్చాత్యరాష్ట్రాల దృక్పథం కారణంగా

మాస్కో, ఏప్రిల్ 9

ఆంగ్లో- సోవియట్, ఫ్రాంకో-సోవియటు ఒడంబడికలను రద్దుపరచడానికి సోవియట్ ప్రభుత్వం నిశ్చయించిందని యీరాత్రి సోవియటు విదేశాంగమంత్రిత్వశాఖవారిచే విదేశ పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రకటించబడినది.

సోవియటు మంత్రివర్గం తీసుకున్న యీనిర్ణయంపై ఇంకా సుప్రీం సోవియటు అభిప్రాయం వెల్లడి కాలేదు. అయినా పాశ్చాత్యరాష్ట్రాలు ఫ్రాన్స్, ఒడంబడికలను ధృవపరిచే వరకూ ఆగకుండానే ఆంగ్లో- సోవియటు (1942 మే 26), ఫ్రాంకో- సోవియటు (1944 డిశంబర్ 10) ఒడంబడికలను రద్దుపరచాలని సోవియటు మంత్రివర్గం సోవియటు ప్రెసిడియంకు సిఫారసుచేసింది.

ఈ ఒడంబడికల నిబంధనలు:

కొత్తగా నాజీ దురాక్రమణ ప్రారంభమయితే యిరుదేశాలు దానినిరోధానికై ఒకేరకమయిన చర్యలు తీసుకోవాలి. పరస్పర సంప్రదింపులకు వీరు సిద్ధంగా ఏ ఒడంబడికలు గాని సంబంధ బాంధవ్యాలు గాని పెట్టుకోరాదు.

ఈ నిబంధనలున్నప్పటికీ పశ్చిమ జర్మనీ పునరాయుధ ధారణకు వీలైన త్వరలో ఫ్రాన్స్ ఒడంబడికలను బ్రిటన్ ఆమోదించడమే రష్యా యీ రద్దుచర్య తీసుకోవడానికి కారణమైంది.

దీనికి తోడుగా త్వరలో ఆస్ట్రియా- రష్యాలమధ్య ఒడంబడిక కుదురగలదని విదేశాంగమంత్రి మాలటోవ్ పేర్కొనడం కలిసి బ్రిటిష్, ఫ్రెంచి అమెరికన్ ప్రతినిధులకు తెలియజరిచారు.

మాస్కోనుండి ఆంగ్లో సోవియటు ఒడంబడిక రద్దు ప్రకటనపై బ్రిటిష్ అధికారులు ఆశ్చర్యం వెలిబుచ్చలేదు. ఇందువల్ల ప్రయోజనం ఉండదనే వారు భావిస్తున్నారు. జనవరి 23న బ్రిటన్ జర్మనీ విషయమై ఎట్టి పెదరింపులకు లొంగకుని రష్యాకు అందజేసిన నోటును వీరు కృష్టికి తెచ్చారు. ఫ్రాన్స్ ఒడంబడికల ఆమోదాన్ని ఆలస్యం పరచడానికి రష్యా చేసిన మరో ఎత్తుగా దీన్ని వీరు చిత్రించారు.

ఫ్రెంచి అమెరికన్ ఫ్రెంచివర్గాలకు కూడా ఈవార్త ఆశ్చర్యం కలిగించకపోయినా వర్గాలు రష్యా చర్యను అనాయాసమని వ్యాఖ్యానించాయి. ఫ్రాన్స్ ఒడంబడికలు రక్షణోద్దేశంకలవిగాని ప్రాంతాలోనోయనుకు ఒడంబడికల ధిక్కరణ తత్వం కలవిగాని వీరతి పోయిపడ్డారు.

[యు.పి.ఐ]

ఆవడి తీర్మానంపై పి.ఎస్.పి. విధానం

జాతీయ కార్యవర్గ సమావేశపు ప్రథమ దినచర్చల్లో అనిర్ణీతస్థితి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9

ఆవడి కాంగ్రెసు కావించిన సామ్యవాద వ్యవస్థాపనతి సమాజ నిర్మాణ తీర్మానంపట్ల పి. ఎస్. పి. విధానాన్ని సవరించి నేడు ప్రజాసోషలిస్టు పార్టీ జాతీయ కార్యవర్గం చర్చించినదాని పర్యవసానాలూ తీసుకోవాలనుకుంటుంది పర్చలు రేపటికి వాయిదా పడ్డాయి. తదుపరి ప్రత్యేక కార్యవర్గ సమావేశాలకు అంధ్ర ఎన్నికలస్థితి, మణిపూర్ సత్యాగ్రహం తిరుగుబాటు సమస్యలు చేపట్టబడుతాయి.

నాలుగు గంటలు జరుగవలసినచర్చలు నేడు 8 గంటలు పైగా జరిగాయి. కాంగ్రెస్ యీలకు దూరంగా ఉంటున్న శ్రీ జయప్రకాశ్ కూడా నేటిచర్చల్లో పాల్గొన్నారు. ఆచార్య నరేంద్రదేవ్ అస్వస్థతవల్ల రాలేకపోయినందున కార్యవర్గ సమావేశానికి డా॥ పి. సి. ఘోష్ అధ్యక్షత వహించారు. డా॥ లోహియా చర్చలకు అందులో లేకపోయారు. నేటి చర్చలో కృపలాని దేవపరులు, అశోక మెహతా పురుషోత్తమదాస్ త్రికందాస్, పట్టంతాను పిళ్ళలు కూడా పాల్గొన్నారు.

పి-ఎస్-పి- కార్యవర్గ సమావేశం సోమవారంవరకూ జరుగవచ్చునని తెలుస్తున్నది. [యు-పి-ఐ]

ఆఫ్‌జల్ గంజాలో ఏప్రిల్ 16 వ తేదీన సాయంత్రం 7.30 గంటలకు ఆవడి

ఆఫ్‌జల్ గంజాలో ఏప్రిల్ 16 వ తేదీన సాయంత్రం 7.30 గంటలకు ఆవడి నివర్గం రెండురోజుల వార్షిక సభ ప్రారంభమవుతుంది. అబ్దుల్లా అలాలుదీన్ అధ్యక్షత వహిస్తారు. (ఎ.ఎన్.ఎస్.)

సిర్పూరులో ప్రమాదం

పనివారల సమర్థతా లోపమే కారణమని వివరణ

హైద్రాబాద్, ఏప్రిల్ 9

సిర్పూరు పేపరుమిల్లు మరియు సిర్ సిల్క్‌మిల్లు యూనియన్ల సంయుక్త కార్యదర్శి శ్రీ బి. కేశవపతి ఒక ప్రకటనచేస్తూ సిర్ సిల్క్ ఫ్యాక్టరీలో జరిగిన ప్రమాదం నిపుణతలేని పనివారల వలన సంభవించినదని, సమర్థతగల పనివారిని నియమించడం ద్వారా అట్టి ప్రమాదాలను నివారించవచ్చునని అన్నారు.

మూడురోజుల 00 నుండి కార్మికులను పనిచేయండి తొలగిస్తూ కార్మికులంలో కొత్తవారినియమిస్తూ మేనేజ్‌మెంటు జారీచేసిన నోటీసులవల్ల దర్యాప్తు జరపాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ప్రతి బిల్లు అంకెలాలను ఎలా విస్తుంపోకూడ ఆశ్చర్యమే కలిగిస్తుంది. హామామ్ మీకు అదాయకరమా! అవి కుంది పట్టు అని మీకు విశ్వసు మగు తెలుసు. ఎందుకంటే అది తాత తయారు.

A TATA PRODUCT

ఇండియా పెట్టుబడితో, ఇండియా నిర్వహణ క్రింద, ఇండియాలోనే తయారవుతున్నది.

కాకా స్పెషల్స్ రెడ్డీ ప్రతి మంగళ వారము, శుక్రవారము, శనివారముల రాత్రి 8 గంటలకు రేడియో సిలోన్‌లో వినండి TS. 9779

ఏనుగు మార్కు
బూట్‌పాలిష్
ఇబాటర్ (షూస్ బూట్లకు, శుభ్రులకు మరియు ఇతర పాదరక్షలకు వాడిన ఎక్కువకాలము నున్నగా.
భాలు బట్ సిడరీ ఇండస్ట్రీస్ కం॥ (ఇండియా) లిమిటెడ్.
సిందరీ మిల్స్, ఎదురు.
బొంబాయి 3-8
ఫోన్ నం. 60605.

శ్రీ సుముఖ సైత్ర బ॥ తదియ
ఉ. 3-50 విశాఖ సా. 5-16
రా. వ. 9-43 ఉ॥ 11-29

గోలకొండ పత్రిక
ఫోన్ నెం. 4280
1955 ఏప్రిల్ 10
ఆదివారము

వైస్‌ఛాన్సెలర్ నియామకం

ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సెలర్ డాక్టర్ భగవంతంగారి గడువు

1955 ఆగస్టు నెలలో పూర్తి కావస్తున్నది. అందుచే యీ ఉన్నతపదవి యెవరికి లభించునాయన్న విషయం అప్పుడే చర్చకువస్తూయున్నది. ఈ విషయంలో ఛాన్సెలర్ గారైన ముఖ్యమంత్రిగారు కొన్ని పేర్లనుగురించి ఆలోచిస్తున్నట్లు వార్తలుబయల్దేరుట ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యాయుల సంఘము కలవర పడుతున్నట్లు వారు వెలువరించిన ప్రకటనవల్ల తెలియ వస్తున్నది. పార్టీలకు చెందిన రాజకీయవేత్తలను నియమించుట సమంజసము కాదని సదరు సంఘమువారు కోరియున్నారు. అట్టి వ్యక్తుల నియామకము జరిగిన యెడల రాజకీయాలనుండి దూరంగా వుండవలసిన విశ్వవిద్యాలయములో పార్టీల రాజకీయాలు ప్రవేశించగలవనియు అట్లు జరుగుట వాంఛనీయం కాదనియు విశ్వవిద్యాలయోపాధ్యాయులుభావించుట సరిగానే యున్నది. అట్లు జరుగకూడదనుటలో నెవ్వరికిని అభిప్రాయ భేదాలుండజాలవు.

కాని పార్టీలకు చెందని వ్యక్తులు వైస్‌ఛాన్సెలర్లుగా నున్నకాలంలో విశ్వవిద్యాలయములో పార్టీ రాజకీయాలు ప్రవేశించలేదా? అని మేము ప్రశ్నిస్తున్నాము. మొదటి నుండియు రాజకీయాల ప్రభావాలు విశ్వవిద్యాలయములో కానవస్తూనేయున్నవి. ప్రస్తుతము దానిలో గొప్ప మార్పు వచ్చినట్లు కానరాదు. హైద్రాబాద్ రాజకీయాలకన్న యెక్కువ పార్టీలు, గ్రూపులు విశ్వవిద్యాలయ అధికారులలోను ఉపాధ్యాయులలో నున్నవని చెప్పుట సత్యదూరం కాజాలదు. విశ్వవిద్యాలయ వ్యవహారాలలో యేమాత్రం సంబంధమున్నవారికైనను యీ విషయాలు స్పష్టపడగలవు. రాజకీయవేత్తల జోక్యంవలననే యీ పరిస్థితి యేర్పడినదా? లేక ఉపాధ్యాయులయొక్క ప్రవర్తనయే యిందుకు కారణమా? అన్న విషయాన్ని ఉపాధ్యాయులే తెల్పుకొనుట మేలు.

వైస్‌ఛాన్సెలర్ నియామక విషయంలో మన విశ్వవిద్యాలయ ఛాన్సలరులో మార్పు రావలెనని మేమెన్నియో పర్యాయములు మా అభిప్రాయాన్ని వెల్లడించియున్నాము. ప్రస్తుతమట్లుజరుగుట వీలు గాకపోయినను ఉపాధ్యాయుల సంఘంవారు సూచించినట్లు సెనేటు అభిప్రాయాన్ని కనుగొనుటలో ఛాన్సెలర్ గారికి ఆక్షేపణ యుండరాదు. ఉపాధ్యాయుల సంఘంవారు సూచించినట్లు విశ్వవిద్యాలయానికి ప్రత్యేక సమస్యలుండును. కాని బోధనానుభవము గలవాడే ఆ సమస్యలను తీర్చగలడని చెప్పుటతో మేము అంగీకరించజాలము. యూనివర్సిటీ వ్యవహారాలతో కొంత సంబంధముండి విద్యా విషయాలలో అభినివేశంకల వ్యక్తికూడ కార్యం నిర్వహించగలడు. ఇట్లని రాజకీయ వేత్తలను నియమించమని మేము సూచించుటలేదు. నిర్బంధాలేవియు లేక ప్రతిపర్యాయ మీకేసు అప్పటి అవసరాలను బట్టి పరిష్కరించే అవకాశముండుట మేలు.

ఈ సందర్భంలో వినవచ్చే పేర్లు విశ్వవిద్యాలయోపాధ్యాయులవలెనే యితరులకున్ను విస్మయాన్ని కల్గించునవిగా నున్నవి. ఈ ముఖ్య నియామకాన్ని జేయునపుడు అన్ని విషయాలు ఆలోచనకు వచ్చునని ఆశిస్తున్నాము.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఇంటిపై దాడి

అవినీతి నిరోధక ఉద్యోగులచే

బెల్గాం, ఏప్రిల్ 8

నిన్న బెల్గాం అవినీతి నిరోధక కమిటీ ఉద్యోగులు పబ్లిక్ వర్క్సు శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ గాంధి ఇంటిలో 9 గంటలసేపు పరిశీలన చేయడం పట్టణంలో కొంత అలజడిని కలిగించింది.

అవినీతి నిరోధక కమిటీ ఉద్యోగులు కొందరు వ్యక్తుల తెలివిడితో శ్రీ గాంధీ యింటికి వచ్చారు. 25 వేల విలువ గల నోట్లను పోలీసు లు వశపర్చుకున్నారు.

ఇరతకముందు రు. 250 గుర్తుచేయబడిన నకిలీనోట్లను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఉద్యోగులకు యిచ్చారు.

ఈ పరిశీలన సందర్భంలో కలక్టర్ శ్రీ ఎస్. కె. రణడె సూపరింటెండింగ్ ఇంజనీరు కూడ ఉన్నారు.

ఇంతవరకు అరెస్టులేమీ జరుగలేదు.

ఉద్యోగ పరీక్షలలో హిందీ మీడియం

కేంద్ర నిర్ణయానికి మద్రాసు ప్రభుత్వ ప్రాతికూల్యం

మద్రాసు, ఏప్రిల్ 9

అఖిలభారతఉద్యోగాలకు యూనియన్‌పబ్లిక్‌సర్వీసు కమీషన్ పరీక్షలకు హిందీని ఏకైకమీడియంగా చేయాలనే ప్రయత్నాన్ని మద్రాస్ ప్రభుత్వము ఆమోదించలేదు.

మద్రాసు ఆర్థిక విద్యా శాఖల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని వివరిస్తూ అంతిమ నిర్ణయం వివిధరాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించినతరువాతనే గైకొనాలన్నారు. 'ఈనంకల్పం హిందీ మాట్లాడని ప్రాంతాల పరిస్థితిని తలక్రిందులుచేయదనే ఆశిస్తున్నాను' అని ఆయనన్నారు.

'శ్రీ అనినాథలింగం చెట్టియార్ లోకసభలో అడిగిన ప్రశ్నలకు హోంమంత్రి సమాధానమిస్తూ తెలిసిన సమాచారం ఈప్రభుత్వానికికూడ పంపించడమైనది. మద్రాసు ప్రభుత్వం తమ అభిప్రాయాలను లోగడనే తెలిపింది" అని ఆయనన్నారు.

హవల్దార్‌కు ప్రెసిడెంటు పతాకం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9

ప్రెసిడెంటు డా॥రాజేంద్రప్రసాద్ అస్సాం పోలీసు హవల్దార్ (అక్టింగ్) శ్రీ తానురాంబోరా శౌర్య సాహసాలకుగాను పోలీసు మెడలను సమర్పించారు. ఒక నేరస్థుని పట్టుకొనడానికి గాను ప్రాణభీతిని నదలి హవల్దార్ అత్యంత ప్రశంసాపాత్రమైన శౌర్య సాహసాలను చూపాడని తేల్కొనబడింది.

రాష్ట్రాల పునర్నిర్మాణం

బి. పి. సి. సి. వైఖరికి సంయుక్త మహారాష్ట్ర కాంగ్రెసువాదుల ఖండన

బొంబాయి, ఏప్రిల్ 9

సంయుక్త మహారాష్ట్రబొంబాయి కాంగ్రెసువాదుల కార్యవర్గం ప్రా॥ డి. ఆర్. ఘాటే అధ్యక్షతలో సమావేశమై రాష్ట్రాల పునర్నిర్మాణ కమీషన్ యొక్క భాషారాష్ట్రాల సమస్య పరిశీలించి నివేదికనుగూర్చి చేయబోతుండగా బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు తిరిగి ఆ సమస్యలేదనెత్తడంపట్ల తన విచారాన్ని వెలిబుచ్చుతూ ఒక తీర్మానం చేసింది.

బి. పి. సి. సి. యొక్క సమావేశమై రాష్ట్రాల భాషాప్రయుక్త పునర్నిర్మాణ అభిప్రాయం 20 యేండ్లవరకు వాయిదా వేయాలనికోరుతూ లోగడ రాష్ట్రాల పునర్నిర్మాణ కమీషన్‌కు సమర్పించిన నివేదికను పునరుద్ఘాటించింది.

బొంబాయి ప్రభుత్వ ఉపమంత్రి శ్రీ॥ జి. ఆర్. నర్వాణేకోసమా 50 మంది సభ్యులు హాజరయిన ఈ కార్యవర్గం ఈ ప్రశ్నను తిరుగతోడటం అవాంఛనీయమని పేర్కొన్నది.

కోడలు హత్యా ప్రయత్నం

స్త్రీకి రెండేళ్ళ కఠినశిక్ష

బొంబాయి, ఏప్రిల్ 9

కోడలినిహత్యచేయ ప్రయత్నించినట్లు నేరం నిరూపించబడిన లక్ష్మిబాయి నాగ్జిపా (45)కు అడిషనల్ సెషన్స్‌జడ్జి శ్రీ ఎం. జి. చితాలే రెండు సంవత్సరాల కఠినశిక్ష విధించ్రు.

ఆమె కుమారుడు రతన్నాగ్జిపాను కూడ ఈ నేరంపై విచారించారు. కాని అతడు నిర్దోషిగా తేలింది.

ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం రతన్ని అతనిభార్య రతన్‌బాయి ఆమె అత్తగారితో సంబంధాలుసరిగా లేనందువలన ప్రత్యేకంగా నివసిస్తున్నారు. రతన్ని అతనిభార్య లక్ష్మిబాయి 1953 సెప్టెంబరులో మతవిషయక ఉపవాసాన్ని పూర్తి చేయడంవలన ఆమెను కలవడానికి వెళ్ళారు. వారు తిరిగి అంధేరికి పోకుండగా లక్ష్మిబాయికూడ వచ్చి అక్కడ కోడలు దుస్తులపై కిరసనాయిలుపోసి నిప్పంటించింది. పొరుగువారువచ్చి ఆమెను ఆసుపత్రికి పంపించారు. అక్కడ చికిత్సచేయగా నయమయింది.

బెంగాలీ మాట్లాడిన బ్రిటిష్ మిషన్ నాయకుడు

కలకత్తా, ఏప్రిల్ 9

బ్రిటిష్ స్టీల్‌మిషన్ నాయకుడు సర్ ఇరిక్‌కోట్సుకు పత్రికా విశేషములు కలుసుకొన్నప్పుడు ఆయన వారిని స్వచ్ఛమైన బెంగాలీభాషలో అభినందించడం ఆశ్చర్యంకలిగించింది.

చాలా కాలంక్రిందట కలకత్తాలో ఉన్న సర్ ఇరిక్ బాంకరూ బెంగాలీని మర్చిపోలేదు "గత 30 ఏండ్లనుగా బెంగాలీకు దూరంగా ఉన్నాను" అని ఆయనన్నారు.

1921 లో ఐ.సి.ఎస్. లో చేరి బెంగాల్‌ప్రభుత్వ ఆర్థికశాఖ అండర్ సెక్రటరీగా సర్ ఇరిక్ పనిచేశారు.

ఇండియా శాస్త్రజ్ఞులకు ఆహ్వానం

ఫ్రెంచి ప్రభుత్వంచే

బెంగుళూరు, ఏప్రిల్ 9

భారత అణుశక్తి కమీషన్ అధ్యక్షులు డా॥ హెచ్. జె. భాభా కలకత్తా విశ్వవిద్యాలయ భౌతికశాస్త్ర ప్రొఫెసర్ డా॥ఎస్. బోస్ ఇండియన్ సైన్సు ఇన్‌స్టిట్యూట్ (బెంగుళూరు) డైరెక్టర్ ప్రా॥ ఎం. ఎస్. థాకర్‌లకు ఫ్రెంచి ప్రభుత్వం ఫ్రాన్సుకు వచ్చి ఉభయ దేశాలకు ప్రయోజనకరమైన వివిధ శాస్త్రీయ సమస్యల్ని చర్చించవలసిందిగా కోరారు.

హైద్రాబాద్ మునిసిపల్

కాంగ్రెసుపార్టీ ఏప్రిల్ 11వ తేదీ సోమవారం కార్యాలయంలో సమావేశమై మేయర్ ఎన్నిక విషయాలు, ప్రత్యేక కమిటీల నియామక విషయాలు చర్చిస్తారు.

పాకిస్తానీయులకు ఘన సన్మానం

జలంధర్, ఏప్రిల్ 9

ఎగ్జిబిషన్ హాకీమ్యాచ్ చూడడానికి నేటి సాయింత్రం వరకు యిక్కడికి వచ్చిచేరిన వేలాది పాకిస్తాన్ పౌరులకు యిక్కడి ప్రజలిచ్చిన ఘన సన్మానం హిందూ-ముస్లిం విశ్వాస ఉద్యమాన్ని దృష్టికితెచ్చినది. ఎక్కడచూసినా అలింగనాలే కనపించినవి. పాకిస్తాన్ వారందరికీ పశ్చిమ పంజాబ్‌లో వారికి తెలిసినవారు తెలియనివారు అందరూ విందులు ఏర్పాటుచేశారు. హోటళ్ళు మిఠాయి దుకాణాలు, సిగరేట్‌పాకులలో వారికి ఉచితంగా వస్తువులు లభించినవి. రిక్షాలు, టాంగాలకుకూడ చార్జీలు తీసుకొన బడలేదు.

వారికిగాను కొన్ని ప్రత్యేక ఉత్సవాలు ఏర్పాటుచేయబడినవి. కొన్ని కవితా గోష్ఠులలో ఉభయదేశాల ఉర్దూకవులూ పాల్గొన్నారు. ఇక్కడి పెద్దఖనీదు ఇమ్రాన్ నానర్ వారికై తెలుపబడింది.

కారు ప్రమాదంలో గాయాలు

నార్మోదర్ రోడ్‌లో జరిగిన కారు ప్రమాదంలో ఏడుగురు పాకిస్తానీ సందర్శకులు చిక్కుకొన్నారు.

ఈ ఏడుగురినీ సివిల్ ఆసుపత్రిలో చేర్చుకొన్నారు. అందు ఇరువురు తీవ్రంగా గాయపడినారు.

వారు ప్రయాణం చేస్తున్న కారు ఒకచెట్టుకు గుద్దుకొన్నదని చెప్పబడుతున్నది. (యు. పి. ఐ.)

ఆజంజాహిమిల్సులో కార్మిక కొట్లాట

11 గురిపై కేసులు

వరంగల్, ఏప్రిల్ 9

మార్చి 28 వ తేదీన పోలీసు లాఠీ చార్జికి చారితీసిన సంఘటనల నందర్భంలో ఆజంజాహిమిల్సుకు చెందిన 11 గురు కార్మికులపై పోలీసులు కేసులు పెట్టారు.

పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ శివకుమార్‌లాల్ ఏప్రిల్ 7 వ తేదీన మిల్సుకువచ్చి పరిస్థితిని పరిశీలించారు.

వరంగల్ కళాశాల

వరంగల్ కళాశాలను పట్టణానికి దూరంగా నుండి త్రిగ్రీకళాశాలగా మార్చడానికి గాను రు. 50000 ను సేకరించడానికి ప్రయత్నాలు జరుగుచున్నవి. ప్రభుత్వశాఖలన్నిటి అధికారుల సమావేశం ఏప్రిల్ 7 వ తేదీన జరిగినప్పుడు నిధి సేకరణ ఉద్యమాన్ని ప్రారంభించాలని నిర్ణయించ బడింది.

జిల్లాకలక్టర్ శ్రీ అనిరుడే అధ్యక్షతలో యిక్కడి జరిగిన అధికార, అనధికార ప్రముఖుల సమావేశంలో జిల్లాలో విద్యా, సాంఘిక, సాంస్కృతిక కార్యక్రమాలకు వినియోగించడానికి నిధి సేకరణకు రేపిల్సు ప్రారంభించాలని నిర్ణయించ బడింది.

(ఎ. ఎన్. ఎస్.)

ఉద్యోగ భవన ప్రారంభోత్సవం

బొంబాయి రాజభవనంలోని కుటుంబాలకు

బొంబాయి, ఏప్రిల్ 9

రాజభవనంలోను ఆ సమీపంలోను నివసించే బీదకుటుంబాలకు అవసరపు ఆదాయాన్ని చేకూర్చే ఉద్యోగ భవనాన్ని రాజభవనంలో నేడు బొంబాయి గవర్నరు డా॥ హరేకృష్ణ మెహతాబ్ ప్రారంభించారు.

గవర్నర్ రాజభవనంలోని ఒక భవనాన్ని ఈ ఉద్యోగ భవనానికై ప్రత్యేకించారు. ఈ కుటుంబాలలో ముఖ్యంగా స్త్రీలకు పార్టుటైం లేక పూర్తికాలపు ఉద్యోగాన్ని ఈ భవనం కల్పిస్తుంది.

ఈ ఉత్సవానికి హాజరైన వారిలో బొంబాయి మంత్రులు ప్రధానన్యాయమూర్తి, శ్రీ బి. జి. ఖేర్, మంత్రి దాస్ పత్కాసా, హెచ్. పి. మోడీ ఉన్నారు.

మొదటిజట్టు 65 మందికి మూలు పడకుట ఎంబ్రాయిడరీ ఖాదీ దుస్తుల తయారీ, ఖాదీలోను ఇతరచేతితయారి వస్తువులతోను బొమ్మల తయారి మున్నగు పనులలో 15 రోజుల శిక్షణ యిచ్చి అతరువాత చేకినం యిస్తారు.

అందరూ మంత్రులే!

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9

కాంగ్రెస్‌పార్టీ ప్రారంభించే సోషలిస్టు వ్యవస్థనిర్మాణంలో కాంగ్రెసు వాదులందరూ ఏదో ఒక 'మంత్రి' అవుతారని తెలుస్తున్నది.

కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శికి సరియైన హిందీ పదంగా 'ప్రధాన మంత్రి' శాశ్వత కార్యదర్శి 'ఈస్తియా మంత్రి' అంతరంగిక కార్యదర్శికి 'నిజ మంత్రి' అని పేర్కొన్నారు.

కాని హిందీలో సమానమైన పదాల్ని కనుగొనడంలో అన్ని యిబ్బందులూ తొలగిపోలేదు. పార్లమెంటరీ కార్యదర్శికి తగు హిందీ పదం యింకనూ చేకూర్చబడలేదు. (జి-ఓ-బి)

దేశ ఆర్థిక వ్యవహారాలు

ప్రఖ్యాత ఆర్థికవేత్తల చర్చ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9

ఆర్థిక శాస్త్రవేత్తల మూడురోజుల సమావేశానికి అధ్యక్షతవహిస్తూ కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి దేశ ముఖ్య ద్విశీయ పంచవర్ష ప్రణాళికను రూపొందించడంలో తలెత్తుతున్న కొన్ని సమస్యల్ని ప్రస్తావించారు.

తరువాత ఆర్థికవేత్తలు ప్రా॥ డి. జి. గాడ్గిల్ అధ్యక్షతలో సమావేశమై ప్రణాళిక స్వరూపంలోని కొన్ని ముఖ్యాంశాలపై ప్రసంగించారు. జాతీయాదాయం, ఉద్యోగావకాశాలు, లోటుబడ్జెటు, ప్రణాళికను రూపొందించడానికి సమాజ సంపదలు అనే విషయాలపై చర్చ జరిగింది.

ప్లానింగ్ కమీషన్ ఉపాధ్యక్షుడు శ్రీ వి. టి. కృష్ణమాచారి సభ్యులు శ్రీ జి. ఎల్. నందా, కె. సి. నియోగి మరియు కేంద్ర డిప్యూటీ ప్లానింగ్ మంత్రి శ్రీ ఎన్. ఎన్. మిశ్రా, ప్రా॥ పి. సి. మహాలనోబిస్ కూడ హాజరైనారు.

కేంద్రసాంఘిక సంక్షేమ బోర్డు

ఇంకా చేయవలసినది చాలాగలదని శ్రీమతి దుర్గాబాయి

కొత్తఢిల్లీ, ఏప్రిల్ 9

'కేంద్ర సాంఘిక సంక్షేమబోర్డు కార్యకలాపాలు కొంతే నిర్వహింపబడగలవనిగా ఉన్నప్పటికి అంకెమాత్రానుసరం విశాంతి తీసుకొని తృప్తిని చెందవలసిన పని లేదు. ఇంకా సాధించవలసినది చేయవలసినది ఎంతో ఉన్నది. దేశపు అన్నివర్గాలవారికి సంక్షేమ కేంద్రాలకు కేంద్రసాంఘిక సంక్షేమబోర్డు సహాయం అభివృద్ధి పరచాలి. అవసరంగలవారికి బాధితులకు అనాథులకు దీని సహాయం అందినట్లే మనం సంతృప్తి చెందవచ్చును అని' ఈ బోర్డు అధ్యక్షురాలు శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ గత రాత్రి ఆలిండియా రేడియోవారి ప్రసంగించినది.

శ్రీమతి దేశ్‌ముఖ్ తమ ప్రసంగంలో ఇది నిర్వహించిన 18 నెలలకాలంలో చేసిన పనిని సమీక్షిస్తూ ఇది సాంఘిక సంక్షేమ సంస్థలకు సహాయమిచ్చుటయేగాక స్వయంగా చాలా సంక్షేమ కార్యక్రమాల నిర్వహించినది అని తెలిపినది.

[యు-పి-ఐ]

బావినీటిపై మోజు

సూరత్, ఏప్రిల్ 9

సూరత్ పట్టణంలోని కొందరు ప్రజలు నల్లా నీటి సదుపాయాలున్నా భావులనుండి నీటిని తెచ్చుకొనడానికి ప్రాధాన్యతనిస్తున్నారు.

ఆరోగ్యఅధికారులు బావినీరుఅనారోగ్యకరమని హెచ్చరిస్తున్నా ప్రజలు బావినీరు పవిత్రమని భావిస్తున్నారు.

భారత దేశంలో నీటి వలన వచ్చే రోగాలవలన 4000 ప్రజలు చనిపోతున్నారని అందనావేయబడింది.

సూరత్ పట్టణంలో 15,000 బావులున్నవి. మునిసిపల్ సానిటరీ కమిటీ అధ్యక్షులు ప్రపంచ ఆరోగ్యసంస్థ ఆధ్వర్యంలో ప్రసంగిస్తూ శుద్ధమైనదీ నల్ల ఫరాయిద్యమాన్ని ప్రారంభించవలసిందిగా కోరారు.

స్త్రీలలో వ్యభిచార నిరోధానికి బిల్లు

త్వరలో భారతప్రభుత్వం ప్రతిపాదిస్తుందని శ్రీమతి రామారావు

బొంబాయి, ఏప్రిల్ 9

స్త్రీలలో వ్యభిచారాన్ని ప్రోత్సహించేవారికి వ్యతిరేకంగా దేశమంతటా వర్తించే ఒక శాసనాన్ని భారత ప్రభుత్వం త్వరలో ప్రవేశపెడుతుందని, ఈబిల్లు నైతిక సాంఘిక ఆరోగ్య సంఘం సమర్పించిన నివేదికపై ఆధారపడివుంటుందని ఆసంఘ అధ్యక్షురాలు శ్రీమతిరమణమ్మ రామారావు ప్రకటించారు.

ఈ విషయంలో గొప్పసాంఘిక ఉద్యమం అవసరమని అది శాసనానికి తోడ్పడికేంద్ర ప్రభుత్వ పునరావాస కృషికి దోహదం చేయాలని ఆమె అన్నారు. విద్య, జీవనస్థాయి హెచ్చింపు స్త్రీలలో వ్యభిచార నియంత్రణకు అత్యవసరమని ఆమె అన్నారు.

కేంద్ర సాంఘిక సంక్షేమబోర్డుచే నియమించబడిన ఈకమిటీ స్త్రీలలో వ్యభిచారంపై ఆసలుపరిస్థితిని గమనించి దానికి కారణాలను గమనిస్తున్నది. అది పారిశ్రామిక పట్టణాలు, నగరాలు, దేవాలయ పట్టణాలు, కాందిశీకులు ఎక్కువగా ఉండే ప్రాంతాలు, వంశపారంపర్య వ్యభిచారాన్ని ఆచరించే కేంద్రాలు పరిశీలిస్తున్నది. అది బాలికల్ని చిన్న వయస్సులోనే అవినీతిపథకాలకు చేరించే సమస్యను కూడా పరిశీలిస్తున్నది. పిల్లల రక్షణ చట్టంక్రింద వారిరక్షణ, వ్యభిచారంతో సన్నిహితంగా ఉండే సుఖవ్యాధులసమస్యకూడా ఆకమిటీ పరిశీలిస్తున్నది.

ఇప్పటికి కమిటీ బొంబాయి, సౌరాష్ట్ర, గుజరాత్, మద్రాసు, పుదుచ్చేరి, బెంగుళూరు, కర్నాటకాలలో పర్యటనను సమాప్తం చేసుకొన్నది. ఆర్థికంగా చితికిపోవడమే స్త్రీలు వ్యభిచార వృత్తిని అవలంభించడానికి ముఖ్య కారణమని కమిటీ అభిప్రాయానికి వచ్చింది.

మతసాంప్రదాయాలు కానలాలను ధిక్కరిస్తూ అవాంఛనీయమైన ఆచారాలకు దారితీస్తున్నవని ఆమె అన్నారు.

గ్రేటర్ బొంబాయిలో 9,000 మంది వ్యభిచారిణులున్నారని, ఈ సంఖ్యలో అప్పుడప్పుడు వ్యభిచారంచేసే వారు చేరలేదని ఆమె అన్నారు. కలకత్తాలో 44,000 మంది వ్యభిచారిణులున్నారు.

మద్రాసు, బొంబాయిలలో "దేవదాసి విధానం" చట్టరీత్యా బహిష్కరించబడింది. మద్రాసు వ్యభిచారాన్ని బొంబాయిలోకంటె సమర్థవంతంగా నిరోధించినది. (యు.పి.ఐ.)

తూర్పు బెంగాల్ పరిస్థితి

గవర్నర్‌తో తూర్పుబెంగాల్ కాంగ్రెస్ అసెంబ్లీపార్టీ నాయకుల చర్చ

కలకత్తా, ఏప్రిల్ 9

కొన్ని రోజుల క్రిందట ఢాకా సెంట్రల్ జైలులో జరగబోయిన నిరసనసూచక తక్షణమే విచారణచేయబడవలసిన తూర్పుబెంగాల్ కాంగ్రెస్ అసెంబ్లీపార్టీ నాయకుడు అనంత కుమార్ దాస్ కార్యదర్శి జస్టిస్‌రంజన్ ధర్ కోరారు. వీరు గత బుధవారం నాడు తూర్పు పాకిస్థాన్ గవర్నర్‌ను కలిశారు.

మిస్టర్ దాస్ ఒక ఇంటర్వ్యూలో విచారణ లేకుండా డిటెన్షన్‌లో ఉంచబడిన వారందరిని వెంటనే విడుదల చేయాలని ముఖ్యంగా అనారోగ్యంగా ఉన్నవారు, చాలాసంవత్సరాల నుండి జైలులో ఉన్నవారు విడుదల చేయబడవలసిన తూర్పు బెంగాల్ గవర్నర్‌ను కోరినట్లు తెలిపారు. డిటెన్యూలవల్ల సరిగా శ్రద్ధవహించి వారి ఆహార తదితర సౌకర్యవిషయాలు మాడవలసిన గవర్నర్‌ను అర్థించారు.

తూర్పు బెంగాల్‌స్థితి ముఖ్యంగా ప్రజలు పశ్చిమ బెంగాల్‌కు అధిక సంఖ్యలో వలసవెళ్ళుతుండటాన్ని గవర్నర్‌తో చర్చించామని చాలా కాలం నుండి తూర్పుబెంగాల్‌లో 91 సెక్షన్ కొనసాగుతుండటంవల్ల పరిస్థితులు దుర్భరమయినదని మిస్టర్ దాస్ విశదీకరించారు.

గవర్నర్ వీరు తెలిపిన విషయాల విచారించుటకు హామీ ఇచ్చారు.

హైద్రాబాదు పురపాలక సంఘం

ఈ క్రింది విషయములు పరిష్కరించుటకై హైద్రాబాదు పురపాలకసంఘ సమావేశము 1955 సం॥ ఏ॥ 16 వ తేది మధ్యాహ్నము 12-0 గంటలకు పురపాలక హాలులో జరుగును.

1. గతసభాచార్య ధృవీకరణ.
2. ప్రశ్నలు
3. 1955-56 సంవత్సరమునకు మేయరు ఎలెక్షన్.
4. 1955-56 సంవత్సరమునకు ఉపమేయరు ఎలెక్షన్.
5. ప్రత్యేకకమిటీల నియామకము మరియు అట్టి కమిటీల సభ్యుల ఎన్నిక.
6. పురపాలకసంఘ కమీషనరు విజ్ఞప్తి:- భారతదేశపు ఇతర పురపాలక సంఘములలో జంతువులను చంపుటయందు అనుసరించబడుచున్న పద్ధతులపైన శ్రీ బి. వెంకటస్వామి ప్రతిపాదన.
7. స్థాయిసంఘ తీర్మానము:- పురపాలకసంఘ కసాయి దుకాణములలో పనిచేయు ముల్లాస్ యొక్క సేవ పొడుగించు విషయమై.
8. " " పురపాలక సంఘ మజ్దూర్ల కుటుంబములకు వజీఫాలు, యీనాములు యిచ్చు విషయము.
9. " " తిరిగి పన్నువిధించుశాఖ ఉద్యోగుల గడువును పొడుగించువిషయమై.
10. " " టాకీమా ఆజాద్ పాన్మశాన భూమి వద్ద వీధిగులను పాతిపెట్టుట ఆపుదల చేయుట.
11. " " పురపాలకసంఘ సభ్యులపేర్లు సివిల్ లిస్టులో నమోదుచేయువిషయమై.
12. " " పురపాలకసంఘ మార్కెట్టుల లోను కసాయి దుకాణములలో విద్యుచ్ఛక్తి కర్చులువిషయమై.
13. న్యాయసంఘ తీర్మానము:- స్థిరాస్థులు, కబాసర్ వెరి, మరియు విద్యుచ్ఛక్తి పన్నులు, యిటి నుండి జనరల్ ప్రాపర్టిటాక్సు అనబిలుచువిషయము.
14. అడ్‌హాక్ సంఘ తీర్మానము:- శ్రీ యస్. యస్. బర్మన్ దాఖలు చేయబడిన మోరీ (డ్రైనేజి) స్కీమును గురించి విషయము.

పురపాలక కార్యదర్శి
హైద్రాబాదు పురపాలకసంఘం.

కథానిక:

హృదయం లేని మానవుడు

రచన:- సి. సి. పున్నయ్య

ఆమెవల్ల తనకుగాని యితరులకుగాని అపకారం, హాని ఏమాత్రంలేదు. ఆమెపూర్వాచారపరాయణత్వమే ముఖ్యమైన. ఆమె దైవభక్తి, ఉదారహృదయం ఆమెను పవిత్రమూర్తి అన్న పూర్ణాదేవిగా నాప్పించివేసేకాని అన్యథా యూహించడము మహా అపరాధము. కల్లకపటము ఎరుగక భర్త తనకుచేస్తున్న ద్రోహాన్ని, మోసమును గ్రహించలేక నిర్మలమైన మనస్సులో భర్తను ప్రేమిస్తూ, ఆయన ప్రేమానురాగాలకు పాత్రురాలు కావాలనే ఆరాటముతప్పితే! ఆమెకు మరొక్కటి తెలియదు. ఆమెనే ఆయన హింసించింది! అపమాన పరంపరలకు గురిచేసింది.

ఆయన నలుగురి దృష్టిలో మహిళా ఉద్ధారకుడు. సంస్కరణాభిలాషి. అభ్యుదయాన్ని ఆశించేవాడు. అయితే కావచ్చు!—విద్యా విజ్ఞానములు లేని, పూర్వాచార పరత్వమున కలవడిన అమాయికయైయున్న భార్యలో తనలో వక్రత్వ పాంథిక, వైజ్ఞానిక విప్లవాత్మకమయిన మార్పు రాలేదని దుడుకులు తనం, కష్టాలపాలుచేయడం, ద్రోహచింతతో వ్యవహరించడం, చివరకు దర్శనమిచ్చి మాట్లాడడానికైనా అనుకైన కూడుగుడ్డ వసతులను సమకూర్చడానికైనా నిరాకరించడము విజ్ఞతకు చిహ్నమని ఎవరం అనగలం? ఇంతకు ఆమె ఆయన స్వేచ్ఛాజీవితానికి అడ్డు నిలువకుండా, దానిఫలితంగా తానసేకష్టాలు, నష్టాలు, అపమానాలు భరిస్తూ భర్తను పవిత్ర హృదయంతో ప్రేమిస్తూ ఆరాధిస్తున్న మాతృమూర్తి ఆమె.

ఆయన చిన్నదానికి, పెద్దదానికి యింట్లో రుసరుసలాడేవాడు భార్యమీద. పప్పులో ఉప్పులేదనో, రాత్రి [illegible] లైట్లు వెలుగు [illegible] యింట్లో [illegible] విమ్మంచలేదనో యింట్లో [illegible] పు ఆమెను ఆడిపోసుకోవ [illegible] యన దైనందిన కార్యక్రమం. [illegible]డిని ఓర్చుకొని భయభక్తులతో ఓర్పుతో సంసారమును దిద్దుకొనివచ్చి యింటికివచ్చే అసంఖ్యాక అతిథులను సత్కరిస్తూ వారికి అన్నపానాది వసతులను ఏర్పరస్తూండే ఆమె అద్భుత హస్తమును చవిచూచినవారు ఆమె పాత్రత్వ శాలి విశ్వేశ్వరుని సతీమణి రేయని కృతజ్ఞతతో చేలుత్తి నమస్కరిస్తుండేవారు. ఆ రోజుల్లో ఆ యిల్లు కళకళలాడుతూ అనుదినం పండుగలా నుండేది.

ఆమె పూర్వకాలపు వ్యక్తి కాబట్టి పట్టు, జరీ, చీరలంటే మహాపోజా. అవి తప్ప సాధారణంగా యితరమైనవి కట్టేదికాదు. నగలు సౌభాగ్యాలంటే యిక చెప్పనవసరంలేదు. బాగా యుండేరోజుల్లో భర్త ఏవో కొన్ని ఆభరణాలు చేయించి పెట్టాడు. కాని క్రమంగా భర్తలో వచ్చినమార్పు ఫలితంగా ఆమెతో మాట్లాడడానికే ఏడగింతుకునే ఆయన నగలు, జరీ పట్టుచీరలు ఏంకొని పెడ్తాడు!

ఆషాఢ సంక్రాంతికి పండుగకు పబ్బాలకు ముందు సాధారణమైన మూలుచీరను 10 రూపాయలకు కొని తెచ్చాడు. ఆమెకుమాత్రం పట్టుచీర కట్టుకోవాలని యుంది ఏమి చెయ్యడం? పట్టుచీరను కొనుక్కుని కట్టుకోవాలంటే ఆరోజుల్లో రు. 50లు కావాలి ఆమె దగ్గర డబ్బెక్కడుంది! ప్రస్తావనగా తను యింటికి తరుగా వస్తూపోతూ యున్న భర్త అప్పమిత్రుడైన గోపాలరావుతో" ఈషాఢ పండుగకు పట్టుచీర కట్టుకుందామని యుందిగాని సాధ్యపడేటట్లు లేదు అన్నది.

"అదేమిటయ్యా!—అలాగంటావు. లక్ష్మీ ప్రసన్నురాలివైన నీకు పట్టుచీరకు కరువేమిటి?—నేను మీవారితో చెప్పితాను తెప్పిస్తాడు" అన్నాడు. ఆరాత్రి భోజనాలయి స్నేహితులిద్దరు ముచ్చటలాడుకునే సందర్భమున "ఏమండీ! అమ్మగారు యీ పండుగకు పట్టుచీర లేదని విచారపడుకున్నారు—ఒకటి తెప్పించి యిద్దురూ!" అన్నాడు.

ఆయన అప్పటికి తలయూపి మరుదినమే గోపాలరావు యిల్లువదిలి పోగానే "భార్యతో" వ్యవహారం చాలాసేపు ముదిరినట్లున్నదే—చీరకావాలని గోపాలరావుతో మొర బెట్టుకున్నావు!—ఆయన చేతనే కానిపించుకో. యీ నీతిమాలిన బ్రతుకు కంటె నీవుచస్తే క్షేమపడిపోతాను" అన్నాడు. ఆరోజునుండి గోపాలరావుతో స్నేహానికి స్వస్తిచెప్పాడు; భోజనం, మరకాం మార్చేసుకొని యింటికి సయితం రాకుండా భార్యమీద ప్రతీకారానికి పూనుకున్న ధోరణిలో పడ్డాడు. కొంతకాలానికది తెలిసి గోపాలరావు ఎంతో వగచి ఆయనను విచక్షణజ్ఞానము, యుక్తాయుక్త పరిజ్ఞానం లేని పశుత్వమునగా భావించి వారి యింటికి రావడం మానేశాడు.

ఇక ఆమహాతల్లి ఆదేవతను చూడండి—శ్రీసంఘం వెనుకబడి యుందని ఉద్ధరించడానికి పూనుకున్నానంటాడు ఆయన—ఏం ఉద్ధరణ! వాస్తవిక పరిజ్ఞానానికి దూరమయి అనుమాన పిశాచమునకు లోబడి మానవత్వమును చంపుకొని రాక్షసునికిమల్లె ప్రవర్తించడమేనా యీయన మహిళా జనోద్ధరణ? స్త్రీలంటే తేలికగా తలచి ఆయన అలా ప్రవర్తించాడే కాని తన బోటి స్త్రీ హృదయం అతి సున్నితమయింది, పవిత్రమైనదని గ్రహించలేకపోయాడు.

ఆరోజున తనుచేసిన ఘోరాపచారమేమిటి? పట్టుచీర పండుగకు లేదు గదాయని గోపాలరావుగారితో ప్రస్తావనగా అనడమేకదా! అంతమాత్రం చేతనేతనకు, గోపాలరావుకు రంకు కట్టాడా! అందరు తనకుమల్లె నీతి నియమాలు తప్పేవారనుకున్నాడు మూఢుడు. ఆనేళ ఆయన తన్ను నిలదీసి అడిగినమాటలు శూలాల్లాగ తనకే యీనాటికి హృదయ మును బాధిస్తున్నవి పాపం! యిక అది గోపాలరావుగారికి తెలిసి ఎంతటి బాధకు గురియయి యుంటాడో!—మూడేళ్ళు పైన సంవత్సరాలు తనతో కాగుగానో, ఓగుగానో కాపురంచేసి, యీవాడు తనకి యాభయవపీటరంకు కట్టడమునకు మనస్సెలా గొచ్చిందో ఆ పాషాణ హృదయుడికి! తాను నిరపరాధినని, పవిత్రురాలనని ఆత్మకు, పరమాత్మకు తెలుసు—ఏ నాటికైనా యదార్థమును గ్రహించి ఆయన తన్ను ఆదరిస్తాడేమో! — ఎబ్బే! ఆయన చూపే తనవైపు లేదు. ఆయనచేసిన అనాలోచితమయిన పనికి తనొక్కతే కాదు—రెండు పవిత్ర హృదయాలు సంక్షోభంతో బాధపడుతుంటే ఆయనకు మట్టుకు శ్రేయస్కరము కాగలదా?

తన ఆనందాన్ని, సౌభాగ్యాన్ని స్వయంగా మంటకలిపాడు. దాని ఫలితంగా దిగులు కూటితో ఆరోగ్యము నశించింది. ఇక తనకు దిక్కెవరున్నారు!—బిడ్డలా, పాపలా—తనకు బిడ్డలైనా పాపలయినా వాళ్ళాయిద్దరే—తన కష్టాన్ని దూది కంటె తడి పెట్టేవారు. బాగ్లుహూడ లేకపోతే తన గతి దిక్కులేనిదైపోయి యుండేవలసిందేగా! ఆయనకు దయాదాక్షిణ్యాలతో బాటు మానవత్వం సయితం వశించడం ఆయనలోని రాక్షస శక్తుల విజృంభణకు దారియయింది.

తనజీవితం దుఃఖభాజన మయింది. బ్రతుకుదామన్నా తనకు సుఖము కనుపించడంలేదు. వ్యాధి తీవ్రరూపం తాలుస్తున్నది. తనకు మందులూ మాకులా! ఆతీగతి విచారించే నాథుడేడీ! భగవంతుడైనా త్వరలో తన జీవితమును అంతముచేస్తే బాగుండు. తనలోగిష్టియారి దానిగా ఎన్నాళ్ళిలా ఏకధారగా ఏడుస్తూ జీవచ్ఛవంలాగ జీవయాత్ర చేయడమే? ఆయన ఉపన్యాసాలిస్తాడు. మహిళాశైథిల్యము వ్యాప్తికని విరాళాలిస్తాడు, కాని అగ్నిసాక్షిగా వివాహమాడి, యింట్లోయుండి "అల్లో లక్ష్మణా" అని ఆయన ఆరోగ్యతను పురస్కరించుకొని ఏడుస్తుంటే యదార్థమును గుర్తించలేకు. ఇంకా దేశంలో యీయువబోటి కపటవేషాల్లోనున్న సంస్కరణాభిలాషులు, చిత్తశుద్ధిలేని దాంభికులు ఎందరున్నారో!—తనబోటి నిష్కల్మష హృదయులకు అపాయకులకు యీ లోకంలో కాపు లేదు.

వాస్తవాన్ని తెలిసికోకుండా కన్నకూతురి శీలాన్ని శంకించే తండ్రులు, చేపికున్న భార్యాశీలాన్ని అనుమానించే భర్తలు, ఒక స్త్రీతో ఒక పురుషుడు మాట్లాడుచుంటే భ్రమపడే మూఢులు యింకా యీ సంఘంలో నున్నారు. అన్న, చెల్లెల్ని చూచి అలుమగలనుకునే గడ్డి ప్రపంచ సామాన్య నాయకుల్లో ఆయన ఒకడు.

ప్రపంచసృష్టిలో అన్నిటిలోను తెలుపు, నలుపు ఉండవచ్చును. అంతమాత్రంచేత ప్రతి స్త్రీహృదయం నీచాతినీచ మయిందనుకోడం పొరబాటు. స్త్రీ పురుషులు లాంటివి కాదు—కనుపించిన పువ్వునల్లా త్రుంచి వాసనచూసి పారేసి మరొకదానికి ప్రాకులాడడానికి ఆమెలోను న్యాయాన్యాయ విచక్షణ, పవిత్రత మానాభిమానాలున్నవి. ద్విపాదులకు చతుష్పాదులకుగల భేదమును నిరూపించే నైతికస్థాయి, ఆత్మవిశ్వాసము, గౌరవములలో స్త్రీపురుషులకు ఏమాత్రము తీసిపోదు సరిగదా మెరుగ్గా నుంటుందని ఆయన గుర్తించాలి.

గోపాలరావు తనపట్ల చనువుగానే వ్యవహరించేవాడు. అది పరస్పరభక్తి కృతజ్ఞతా చిహ్నమేకాని నీచమానవులు తలచే కామకలాపం కాదు. అక్కడే ఆయన కళ్లుండీ కళ్లులేనట్లు వ్యవహరించింది. తమ మధ్యగల సద్భావసామరస్యధూతులనండీ, ప్రేమనండీ—అది నిర్మలమైనట్టి నిష్కళంకమైన పవిత్రతాచిహ్నం, అది స్వర్గమునుండి ప్రవహించే భాగీరథివంటిది. ప్రేమ కేవలం భౌతిక సౌఖ్యానికి, పశుకామాన్ని తీర్చుకోడానికి ఉపయోగపడేదని ఆయన యూహా!—అవును మానవుడు ఏ రంగు అద్దాల్లోనుండాచూస్తే ప్రపంచం ఆ రంగుగా నున్నట్లు కనుపిస్తుడటం సహజం.

ప్రేమయొక్క స్వరూపభేదాలను తెలిసికోకలుగని ఆయన తనఅమాయిక జీవితాన్ని బలికోరితే మట్టుకు ఆయనకువచ్చే లాభమేముంటుంది? తనకూ అవసానదశ దగ్గరకువచ్చింది. తన జీవయాత్రికోబాటు తనలోని ఓర్పు, సహనములుకూడ అంతకుకుతవి. తన జీవితాంతము తర్వాత ఆయనసుఖయితే తనకెందుకు? అయినా తన జీవిత చరిత్ర వాస్తవ పరిజ్ఞానంతో మంచి పెద్దలు తెలిసికోకుండా అనుమానాలకు గురికావడం ఆత్మ విద్రోహమని గుర్తించడానికి వినియోగపడితే తన ఆత్మ పరిపూర్ణశాంతి నొందుతుంది. కపటవేషాలతో దుర్వ్యవసనాలతో సంస్కర్తలమంటూ వ్యవహరించే వారినొకకంటె బంధము కనిపెట్టి యుండాలని ఆమె ఆత్మ యిహపరాలు రెండిట్లోను ఘోషిస్తూనే యుంటుంది.

ఆ పుణ్యమూర్తి పసుపు కుంకుమలతో శాశ్వత ఆనందాన్ని ఆశ్వేషిస్తూ పరమపదాని కేగింది.

తెలుసుకోండి

1. మనదేశంలో ప్రతి 27 చదరపు మైళ్ళకు ప్రతి 7773 మందికి ఒక్కొక్కటి వంతున తపాలా ఆఫీసులు నెలకొల్పబడి వున్నాయి.
2. పంచవర్షప్రణాళిక మొదటిమూడు సంవత్సరాలలోనూ ఏడాదికి సగటున 155 క్రొత్త టెలిగ్రాఫ్ ఆఫీసులు ప్రారంభించబడ్డాయి. 1954 ఏప్రిల్ నుంచి డిసెంబరువరకు మొత్తం 180, టెలిగ్రాఫ్ ఆఫీసులు క్రొత్తగా ప్రారంభించబడ్డాయి.
3. ప్రస్తుతం మనదేశంలో దిగుమతి చేయబడిన విడిభాగాలను కలిపి ట్రాక్టర్లు నిర్మించే సంస్థలు రెండు వున్నాయి. ట్రాక్టర్లు మినహా మిగతా వ్యవసాయ పరికరాలను తయారుచేసే కార్ఖానాలు 60 పైచిలుకు ఉన్నాయి.
4. 1954లో ఇండియాలో 14,78000 టన్నుల దంపుడు బియ్యం ఉత్పత్తి చేయబడగా 1953లో 12,914,000 టన్నులు మాత్రమే ఉత్పత్తి చేయబడ్డాయి.
5. ఇండియాలో 1954 జనవరి ఒకటవ తేదీనాటికి విదేశీయుల యాజమాన్యంలోకల వ్యాపార సంస్థలలో ఉద్యోగులుగా నియమించబడిన భారతీయుల సంఖ్య నూటికి 70.6 వారిసంఖ్య 1952 లో నూటికి 55.3 మాత్రమే.
6. అంతర్జాతీయ బ్యాంకి మొత్తంవాటా ధనం 10280 లక్షల డాలర్లలోనూ ఇండియా వంతు 4000 లక్షల డాలర్లు.
7. 1953 మార్చిలో ప్రారంభించబడిన మహిళల చిన్న మొత్తల పొదుపు ఉద్యమంద్వారా 1955 ఫిబ్రవరి 10వ తేదీనాటికి 1,47,17,000 రు.లు ఆదాచేయబడ్డాయి.
8. 1951–55 మొదటిమూడు పాదాలలోనూ కేంద్ర ప్రభుత్వం ఖాదీ అభివృద్ధినిమిత్తం 88,50,000 రూ.లు గ్రాంట్లుగా నూ 1,21,75,000 రూపాయలు ఋణంగానూ ఇచ్చింది.
9. 1953–54 లో ప్రకృతి సిద్ధమైన ఇబ్బందులకు గురియైనందున ఏడు రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం గ్రాంటులు ఇచ్చింది. ఇందులో అస్సాంకు 8.07 లక్షల రూపాయలు, బీహారుకు 90 లక్షల రూపాయలు, బొంబాయికి 9 లక్షల రూపాయలు, మద్రాసుకు 20.15 లక్షల రూపాయలు, రాజస్థాన్‌కు 10.16 లక్షల రూపాయలు, ఉత్తర ప్రదేశ్‌కు 4.23 లక్షల రూపాయలు, మధ్యభారత్‌కు 1 లక్షరూపాయలు ఇవ్వబడ్డాయి.
10. 1954 లో ఇండియాలో కాగితం ఉత్పత్తి 1,55,328 టన్నులకు పెరిగింది. 1950 లో కాగితం ఉత్పత్తి 1,08,907 టన్నులు మాత్రమే.
11. టెలిఫోను ఎక్స్ఛేంజీ విడిభాగాలలో నూటికి 50 వంతులకు పైగా ఇప్పుడు మనదేశంలోనే తయారు చేయబడుతున్నాయి.
12. ఇప్పటివరకు దేశం మొత్తంమీద 4 కోట్లమందికి క్షయవ్యాధి నివారణ పరీక్ష జరుపబడింది. అందులో 129 లక్షల మందికి బి.సి.జి. టీకాలు వేయబడ్డాయి. ఈ ఉద్యమం 1948 లో ప్రారంభించబడింది.

భారతీయ నాట్య సంప్రదాయం-4

మణిపురి నృత్యాలు

రచన: శ్రీమతి శ్రీమతి ఠాకూర్

అస్సాం ఈశాన్య సరిహద్దున: హిమనగస్థగితమైన ఒక చిన్న మండలం పేరు మణిపూర్. ఈనాడు దేశంలో "మణిపూర్ నాట్యం"గా వ్యవహరించబడుతున్న నృత్యం మణిపూర్‌లోని "రాసలీలా" నృత్య శైలికి సన్నిహిత సాదృశ్యంకల ఒక ప్రత్యామ్నాయరూపం. మణిపూర్‌లో ప్రచారంలోవున్న వివిధ నృత్యరీతులను గురించి బైటి ప్రపంచానికి ఇటీవలివరకూ ఎక్కువ తెలియరు.

ఈ వ్యాసంలో శ్రీమతి శ్రీమతి ఠాకూర్ మణిపూర్‌లోని నాలుగు ప్రధాన నృత్యశైలుల లక్షణాలను సవివరంగా వర్ణించారు.

మణిపురి నాట్యంలో ప్రజల మత దాయం నేటికీ సజీవమైవుంది. ఈ సంప్రదాయాలూ ఆచారాలూ పడుగునగా, పేకగా అల్లుకుపోయాయి. పూర్వకాలపు నృత్యాలలో శివపార్వతుల పురాణగాథలు ముఖ్యవస్తువుగానూ, ఆ అనంతరం వైష్ణవమత వ్యాప్తితో, రాధాకృష్ణులప్రేమ గాథలు నాట్యనియమంగానూ స్వీకరించబడ్డాయి. మణిపూరులో ఈనాడు ప్రధాన నృత్యరీతులు ప్రచారంలో వున్నాయి: అవి:—ఒకటి 'లైహరోబా'. శాస్త్రకృత నృత్యం. రెండు 'అస్త్రవిద్య' మూడు "చలన్‌గథన్"; నాలుగు "రాసలీల".

స్వర్గోత్సవం

మణిపూర్‌లో ప్రచారంలో వున్న వివిధ నృత్యరీతులలోనూ, 'లైహరోబా' అనే నృత్యశైలి ప్రాచీనతమమైంది. 'లైహరోబా' అంటే దేవతల ఉత్సవం అని అర్థం. ఈ లైహరోబా అనే నాట్యం ఒకవిధమైన నృత్యనాటకం. ఇందులోని కొలువుకూటములో ధ్వజారోహణోత్సవ సందర్భాన ఏ నాట్యమైతే జరుగుతుందని భరతుని నాట్యశాస్త్రంలో వర్ణించబడివుందో, ఆ నాట్యానికిన్నీ ఈ "లైహరోబా" కూ సాదృశ్యమున్నది. ఈనాడు 'మైరాంగ్ లైహరోబా' 'ఉమాంగ్ లైహరోబా' అనే రెండురకాల శాస్త్రీయ నృత్యాలుమణిపూరులో ప్రచారంలో వున్నాయి. ప్రతియేటా చైత్ర వైశాఖ మాసాలలో ఏప్రిల్ మే నెలల్లో మైరాంగ్ గ్రామంలో ధాంగ్దింగ్ దేవాలయ ప్రాంగణంలో, ఒకపెద్ద నృత్యోత్సవం జరుగుతుంది. ఈ ఉత్సవం వారంరోజులుమొదలుకొని 10 రోజుల వరకూ జరుగుతూ వుంటుంది. ఇందులో అనేకమంది పురుషులు స్త్రీలుగా కూడా పాల్గొంటారు. ఈ నృత్య నాటకంలో "మైరాంగ్ పర్వ" అనే ఒక మణిపురీ పురాణంలోని కథలూగాథలూ అభినయించబడతాయి. నాటకంలో ఏకపాత్ర నృత్యాలూ, ద్వంద్వ నృత్యాలూ "మంది" (బృంద)నృత్యాలూ కూడావుంటాయి. శివపార్వతుల అవతారాలుగా భావించబడే ఖంబ, ఫైబీలనుగురించిన కథలు ఈ నాటకంలోని విషయం.

ఈ ఖంబ, ఫైబీలనృత్యాలు ఎక్కువ వైవిధ్యంగానీ అభినయ సౌభాగ్యంగానీ లేకుండా అతిసరళంగా సామాన్యంగా వుంటాయి. కానీ నాటకంలోని "బృంద" నృత్యాలు మాత్రం వేషధారణ దృష్ట్యాఏమి, అంగవిన్యాసాల దృష్ట్యాఏమి, ఎంతో రంజకంగా వుంటాయి.

'లైహరోబా' లక్షణాలు

ఆదిలో లైహరోబా స్వరూపం ఎలా వుండేదో ఇప్పుడు ఎక్కువమందికి తెలియదు. గురూనూర్యబడానింగుయొక్క కళాభిజ్ఞత, రసపిపాస ధర్మమూలని, ఈ నృత్య సంప్రదాయం ఈనాడు కేవలం అతికినట్టుగా కాక చక్కగా ఒకదానితో ఒకటి కలిసిపోయి, నాట్యానికి ఒక నిండుతనాన్ని కల్పిస్తాయి. భౌతిక అతీతమైన ఇక ఆధ్యాత్మిక రామణీయకతం మాధుర్యంతోనిండి నిబిడీకృతమై, ఈ నాట్యాలు జీవితంయొక్క అంతరార్థాన్ని లేదా పరమార్థాన్ని ద్యోతకం చేస్తాయి.

అమ్మా! భారతమాతా!

ధన్యశ్రీ

అమ్మా! భారతమాతా!
శాంతికొరకు నీదుయాత్రి
మహోజ్వలంబు నీదుపాత్రి
నీ మార్గము స్వేచ్ఛా విలసితమమ్మా!
నీ హృదయము కరుణా శోభితమమ్మా!
హిమగిరి శిఖరోపరి ధావళ్యము
నీ యశోత్తుంగ మేరుపులకు
అనిమ్మకరణోత్సవంబు
జరుపు నిలుమ తల్లీ!
దివ్య జీవన దీగముల
కలనాదము లనవరతము
నీ సురుచిర జాడుముగా
గానము సేయుము తల్లీ!
దివ్య పుష్ప సంచయంబు
లెన్నెన్నో నీ హృదిలో
పరిమళించినవి మాతా!
భవ్య సత్యగాథావళు
లెన్నెన్నో నీ తీర్పున
మదము నందినవి మాతా!
ప్రేమబోధ సల్పినట్టి యోగీంద్రులు
ప్రేమతోడ పాలించిన ప్రభుచంద్రులు
నీ చరిత్ర గాథలలో నిలచినారు జననీ!
సజీవ దరహా సోజ్వలితము లగు
శిల్పంబులు
నిశ్వాసా పూరిత అద్యద్భుత
స్మృతి చిహ్నంబులు
కలకాలము నీ కాగిలి యందుండును
జననీ!
విశ్వాత్మవు నీ వమ్మా!
కనక గర్భ వీవమ్మా!
ఆ సంపద కందరమూ
సమభాగ స్వాములమై
కాంత్యభ్యున్నతి తోవను
పయనింతుము తల్లీ!
ఇది నిజంబు! ఇది నిజంబు
దీవింపుము మము నిత్యము
అమ్మా! భారతమాతా!

(దక్కను టైమ్సులోని నా ఆంగ్లగీతం ఆధారంగా)

తక్కువ పెట్టుబడి - ఎక్కువ లాభము

మంచి తరుణము ఉపయోగించండి మాజంజాహీ మార్కెట్టు వద్ద వినాయకరావు భవనములో ఉన్న మా బ్రాంచి ఆఫీసుతో సంప్రదించండి. ఫోన్ నెం: 5335.

మేర్లు: దూది, బంగారిమ, నూనెగింజలు మొదలగు వాటిలో వ్యాపారము కొరకు.

గోయల్ బ్రదర్స్ అండ్ కం. లిమిటెడ్

నవ్‌సరి ఛేంబర్స్, ఫోర్టు బాంబె

ఫోన్: నెం. 31449. గ్రామ్స్ గోయల్ ఫ్రెండ్.

మీకు తెలుసునా?

హైదరాబాదు స్టేట్ బ్యాంక్.

రు. 100/- రు. 500/- రు 1000/- రు. 5000/- విలువగల

3 సంవత్సరముల క్యాష్ సర్టిఫికెట్లు మీద

సంవత్సరానికి 3 1/2 % ఆకర్షణీయమగు వడ్డీ యిస్తూవున్న సంగతి,

ఇతర వివరములకు:

స్టేట్ బ్యాంకు యొక్క ఏ బ్రాంచికైనను వ్రాయవచ్చును.

కె. పి. ఆర్. మీనన్,

మేనేజింగ్ డైరెక్టర్.

'రాసలీలా నాట్యం'

మణిపూరులో బహుళ ప్రచారంలో వున్న రాసలీలా నాట్యమే, ఇక్కడి నృత్యరీతులలోకెల్లా ముఖ్యమైనది. గేయ నృత్యాత్మకంగా శ్రీకృష్ణలీలలను అయిదు అంకాలలో ప్రదర్శించే నృత్యనాట్యమిది. ప్రేయసీ ప్రియుల సమాగమంతో, మహారసానుభూతిలో ఈ నాట్యం పర్యవసిస్తుంది.

భాగవత సంప్రదాయాలను అనుసరించి "కుంజ", "వసంత", "మహా" "నిత్య" అనే నాలుగు ముఖ్య రాస నృత్యాలు ఈ రాసలీలలో ప్రదర్శించబడతాయి. "నిత్య" అనే నృత్యం సంవత్సరం పొడుగునా ఏఋతువులో అయినా ప్రదర్శించవచ్చును. కాని మొదటి మూడు నృత్యాలు మాత్రం వసంతా అశ్విని, వైశాఖ, కార్తీక మాసాలలో మాత్రమే ప్రదర్శించాలనే నియమము వుంది. ఈ నృత్యోత్సవాలు సాధారణంగా రాజస్థానంలోగానీ స్థానిక ప్రముఖుల పర్యవేక్షణ క్రిందగానీ జరుగుతాయి. వైష్ణవుల పర్వదినాలలో ప్రదర్శించబడే ఈ రాసనృత్యాలకు ప్రసిద్ధులైన సంగీత విద్వాంసులు పురుషులూ స్త్రీలూ కూడా ఆహ్వానించబడతారు. ఈ ఉత్సవాలకూ నృత్యాలకూ వైష్ణవోద్దృష్టిలో ఎంతో ఆధ్యాత్మిక ప్రాధాన్యమున్నది. వీటి ప్రదర్శనకు "రాసమండలాలని" వలయాకారంగల మండపాలు నిర్మిస్తారు. మండప మధ్యలో రంగం ఏర్పాటు చేయబడుతుంది. ప్రేక్షకులు రంగంచుట్టూ ఆసీనులై వుంటారు. వాద్య సమ్మేళనంలో మృదంగం, మంజీర, వేణువు వుంటాయి. దురదృష్టవశాత్తూ ఇటీవల హార్మోనికూడా ఈ వాద్య సమ్మేళనంలో ప్రవేశించింది.

వేషభూషలు

"రాసలీలా" నాట్య బృందములో కృష్ణుడొక్కడే పురుషపాత్ర. ఎర్రని పట్టు తాపీతా, ప్రత్యేకమైన శిరోవేష్టనం, జాజ్వల్యమానమైన ఘూషణాలతో కృష్ణుడు అలంకరించబడుతాడు. ఇక గోపికలు మిసుకు రవికెలు తొడిగి, ఎర్రని లేదా నల్లని పరికిణీకట్టి దానిపైన మరో తెల్లని పరికిణీ ధరించి శోభాకారం కలిగిన నల్లని పొడుగాటి టోపీలతో తెల్లని సరిగంచు ముసుగులతో సజ్జీకరించబడతారు.

"గీత గోవిందం, కల్పతరు, గోవింద లీలామృతం" వంటి భక్తిరస పూరితమైన గ్రంథాలనుంచి కీర్తనలు ఆలాపన చేయడంతో ఉత్సవాలు ప్రారంభమౌతాయి. అనంతరం రంగంమీదికి సూత్రధారుడు ప్రవేశించి, ప్రేక్షకులకు కథాలకాన్ని వివరించి ముఖ్య పాత్రలను పరిచయము చేస్తాడు. నాట్యం శ్రీకృష్ణ ప్రార్థనతో "భంగీపరేంగ్" అనే నృత్యంతో ప్రారంభమవుతుంది.

నాట్యక్రమంలో వరుసగా "భంగీపరేంగ్, ఖుంపరేంగ్, బ్రిన్నమ్, బృందావళి పరేంగ్, గోష్ఠపరేంగ్, గోష్ఠ బృన్నమ్‌పరేంగ్" అనే అయిదు రకాలనృత్యాలుచేయబడతాయి. మొదటిమూడునృత్యాలూ "లాస్య" జాతికి తక్కినరెండూ "తాండవజాతికి చెందుతాయి. ఈ నృత్యాలన్నిటిలోకి మనుటాయి మానమైనది. 'భంగీపరేంగ్' ఏక ద్వితాళ బద్ధంగా సుమారు ఒక అరగంటసేపు ఈ నృత్యం చేయబడుతుంది. నర్తకులు భక్తిపారవశ్యాలతో లయబద్ధంగా లలితంగా లాస్యము చేస్తారు. నిబిడారంభంలో వేణునాదం చేస్తూ, త్రిభంగిగా నిలబడిన శ్రీకృష్ణుడూ రాధతో సమాగమ పారవశ్యాన్ని అనుభవిస్తున్న శ్రీకృష్ణుడూ, గోపీజన మధ్యంలో సాక్షాత్కరించిన శ్రీకృష్ణుడు రకరకాల భంగిమలలో విన్యాసాలతో ప్రేక్షకులకు దర్శనమిస్తాడు. పుష్పాటవయం,జలక్రీడా నృత్యాలలో రాసలీలలు సమాప్తమౌతాయి.

'గోష్ఠలీల'

ఇక 'గోష్ఠలీలా' నృత్యాలు కార్తీకమాసాంతంలో జరుగుతాయి. ఈ నృత్యాలు 'తాండవ'జాతి కిందికి వస్తాయి. శ్రీకృష్ణుణ్ణి తమతో ఆడుకోనివ్వవలసిందని గోపబాలుర యశోదను ప్రార్థించి, కృష్ణుడితో కలసివెళ్ళి అడవిలో విరవిహారం చేయుటం, కాళీయదమన నృత్యం, ఈ 'గోష్ఠలీలల్లో' ముఖ్య ఘట్టాలు.

శ్రీకృష్ణ పరమైన శ్రీమణిపురీ నృత్యంలో మానవులయెడ పరమాత్ముని నిరవధికమైన ప్రేమా భక్తులకు వశంవదుడై ఎనుకోరికను అనుసరించి వారికి శత సహస్రి రూపాలలో ఏకకాలంలోనే సాక్షాత్కారం యివ్వడం,వారితో తాదాత్మ్యతల్ని పొందటం, వెయ్యిమాటలెందుకు? భక్తిరసస్య పారమ్యం పడేపడే ఈ నృత్యాలలో జాలువారుతూ వుంటుంది.

మణిపురీ నృత్యాలు—శాస్త్రీయమైనవిగానీ, తద్భిన్నమైనవిగానీ అనందంతో జనసమ్మతులతో వింటూ, ఊచితిబడమె వుంటాయి. నృత్యాలలోని ఆయా ఘట్టాలు కేవలం అతికినట్టుగా కాక చక్కగా ఒకదానితో ఒకటి కలిసిపోయి, నాట్యానికి ఒక నిండుతనాన్ని కల్పిస్తాయి. భౌతిక అతీతమైన ఇక ఆధ్యాత్మిక రామణీయకతం మాధుర్యంతోనిండి నిబిడీకృతమై, ఈ నాట్యాలు జీవితంయొక్క అంతరార్థాన్ని లేదా పరమార్థాన్ని ద్యోతకం చేస్తాయి.

భూసార, రసాయన పరిశోధనలు

ఫలసాయాభివృద్ధికి శాస్త్రజ్ఞుల కృషి

రచన: శ్రీ ఎస్. పి. రాయ్ చౌదరి భూసార, రసాయనశాఖ అధిపతి

1905 వ సంవత్సరంలో, బీహారులో పూసావద్ద "ఇంపీరియల్ అగ్రికల్చరల్ రిసెర్చి ఇన్‌స్టిట్యూట్"ను నెలకొల్పినప్పటినుంచీ, ఇండియాలో భూసారాన్ని గురించీ, వ్యావసాయిక రసాయన శాస్త్రానికి సంబంధించీ, క్రమబద్ధంగా పరిశోధనలు ప్రారంభమయాయి. నాటి "ఇంపీరియల్ అగ్రికల్చరల్ రిసెర్చి ఇన్‌స్టిట్యూట్", నేడు భారతీయ వ్యవసాయ పరిశోధనాలయం అనే పేరుతో వ్యవహరించబడుతోంది.

అంతకు కొద్ది సంవత్సరాలు పూర్వమే భారత ప్రభుత్వ వ్యవసాయ రసాయన శాస్త్రజ్ఞుడుగా నియమితుడైన జె.డబ్ల్యు. లెదర్ పరిశోధనాలయాన్ని స్థాపించిన నాటినుంచీ, భూమియొక్క శీతోష్ణస్థితులను గురించీ, వృక్షశాస్త్ర సంబంధితమైన వాయువులనుగురించీ, మైదానపుగుదలకు కావలసిన రసాయనిక ఆహార పదార్థాలు ఎలా కొట్టుకు పోయేదీ, పంటకు కావలసిన నీటివనరు, భూమియొక్క ఔరత్వ లవణత్వాల గురించీ, సమగ్రంగా పరిశోధనలు ప్రారంభించాయి. భూసారం మొదలైన వాటిని పరీక్షించడానికి, ప్రామాణికమైన కొన్ని పద్ధతులను కూడా ఆయన రూపొందించారు. అంతేకాదు మున్ముందుగా భారతదేశంలోని వివిధ ప్రాంతాల భూములనూ, వాటి వాటి లక్షణాలను బట్టి ప్రత్యేకమంగా కొన్ని నిర్దిష్టమైన తరగతుల క్రింద విభాగించిందికూడా ఆయనే. భూసారం, పైర్లు, పాడిపరిశ్రమలకు సంబంధించిన రసాయన శాస్త్రంలో ప్రాథమిక పరిశోధనలు జరిపిన ఖ్యాతిని జె.డబ్ల్యు. లెదర్ అర్జించుకుంటే, వ్యావసాయక క్రిమిశాస్త్రంలో పరిశోధనలు జరిపి సి.ఎస్. హచిన్సన్ చిరస్మరణీయుడయాడు.

క్రమబద్ధమైన పరిశోధన

1934 లో బీహార్‌లో ప్రళయకరమైన భూకంపం రావడంతో, వ్యవసాయ పరిశోధనాలయాన్ని పూసానుంచి న్యూఢిల్లీకి బదిలీ చేయవలసి వచ్చింది. ఆ తర్వాత నుంచీ, భూసారాన్ని గురించీ, భూమిలోని రసాయన పదార్థాలను గురించీ, క్రమబద్ధమైన పరిశోధనలు సాగించటం, వివిధ ప్రాంతాలలోని భూముల రకాలను సూచించే మరొక్కొక్కదానిని తయారు చేయడం, పైర్లకూ భూసారాన్నీ గురించిన పరిశోధనలలో స్పెక్ట్రోస్కాపీ విధానాలనుకూడా ప్రవేశపెట్టడంలాంటి కార్యక్రమాలకోసం ప్రారంభంచేశారు. ఆ తర్వాత 1946 లో భారతీయ వ్యవసాయ పరిశోధనాలయ చరిత్రలో రెండవ ముఖ్యఘట్టం ఆరంభమైంది. పథకపు పంచవర్ష ప్రణాళిక క్రింద మొదలుపెట్టిన సూక్ష్మ పరిశోధనా కార్యక్రమాలలో, వివిధ ప్రాంతాలలోని భూములసారాన్నీ లక్షణాలనూ క్షుణ్ణంగా పరిశీలించి ఆ భూముల రకాలను గూర్చిన పటాలను తయారు చేయడం, కొత్త రసాయనిక ఎరువులను ప్రయోగించి లాభనష్టాలను పరీక్ష చేయడం, భూసార పరీక్షలు, రేడియో ధార్మిక విధానంతో పైర్లలో కొన్ని మూల పదార్థాల వృద్ధిస్థితి విలీనాలను పరీక్షించడం ముఖ్యంగా పేర్కొనగలిగినట్టివి.

"జె.డబ్ల్యు. లెదర్" భారతదేశంలోని వివిధ ప్రాంతాలభూములనూ, ఒండ్రు నేల, కల్లరేగడినేల, ఎర్రనేల, ఎర్ర జాతినేల అని స్థూలంగా నాలుగు రకాల క్రింద విభజించాయి. 1945లో అఖిల భారత భూసార పరిశీలన కార్యక్రమ నిర్వాహకుల అంతిమ నివేదికలో, వివిధ ప్రాంతాల భూముల రకాలను సూచించే పటం కూడా ఒకటి పొందుపరచబడింది. 1955 ఏప్రిల్‌నుంచీ పూర్వంకన్నా సమగ్రమూ సూక్ష్మమూ అయిన భూసార పరిశీలన కార్యక్రమం మరొకటి ప్రారంభించబడుతుంది.

భూసారం దృష్ట్యానూ, పైర్లపెరుగుదల దృష్ట్యానూ, మట్టిలో మాంగనీస్, బోరాన్, మెలిబ్డినం, తుత్తునాగం, రాగి, వంటి సూక్ష్మధాతువేళాల ఉనికివల్ల చేకూరే ప్రయోజనాలను గూర్చి 1940 నుంచీ పరిశోధనలు ఆరంభమయాయి. ఒక్కొక్కప్పుడు, భూమిలో విపరీతమైన ఆమ్లప్రభావంవల్లా, మరొకప్పుడు, ఇతర కారణాలవల్లా, ఈ ధాతువులు ఎక్కువగా పేరుకోవడంవల్లా, పైర్లకు ప్రాణపదమైన కొన్ని ధాతువులు లోపించి పోవడం సంభవిస్తూ వుంటుందని పరిశోధనలవల్ల తేలింది.

భూసార పరీక్షలు

మట్టిలో మొక్కలు సులభంగా జీర్ణించుకోగల్గిన పాస్ఫేటు ఎంతవుందీ లెక్కకట్టడానికి ఒక కొత్త పద్ధతి కనిపెట్టబడింది. కొంత పొటాషియమ్ కార్బొనేటు తీసుకొని, మట్టిలోని, పాస్ఫేటున్నదాంతో కలిసేటట్టు చేసి, ఆసారాన్ని పరీక్షించేటట్టయితే మట్టిలో అసలు పాస్ఫేటు ఎంతవుందీ అంచనా వేయవచ్చును. ఇదే కాకప్రయోగం కొత్త పద్ధతి అనేక ప్రాంతాలభూములను ఈ విధంగా పరిశీలించగా తేలిందేమిటంటే, మట్టిలో వుండే పొటాస్ పరిమాణం, ఆ ప్రాంతంలో భూగర్భం మొదట్లో ఏ విధంగా ఏర్పడిందీ అనే దానిమీద ఆధారపడివుంటుంది. గంగానదీ ప్రాంతపు ఒండ్రు నేలలోనూ, వింధ్య పర్వత శ్రేణి ప్రాంతభూములలోనూ, పొటాస్ చాలా స్వల్పంగా వుంటుంది. పొటాస్ అంటూ లభ్యం కావాలేగాని దానిని లోపల యిముడ్చుకోగల శక్తి యీ భూములకు చాలా అధికం. క్వార్టజ్ శిలాగర్భం కలిగిన భూములూ, కొన్ని తీర ప్రాంతపు ఒండు నేలలలో పొటాస్ చాలా అధికంగా వుంటుంది. కానైతే పొటాస్‌ను లోపల యిముడ్చుకొని నిలుపుకొనే శక్తి వీటికి మృగ్యం.

చవిటి నేలలు, లవణ సారవు నేలల స్వరూప స్వభావాలూ, అట్టి నేలలు ఆయా ప్రాంతాలలో ఎలా ఏర్పడిందీ, ఈ విషయాలను గురించి కూడా విస్తృతంగా పరిశోధనలు జరిగాయి. చవిటి నేలల క్షారలక్షణాన్ని తొలగించి, భూమిని వ్యవసాయయోగ్యం చెయ్యడానికి కొన్నిచోట్ల జిప్సం [illegible] ప్రవేశించగలుగు [illegible] అయినా [illegible] పరిశీలించగలుగు [illegible] అయినా [illegible] సలహా ఇచ్చారు. అంతేకాక, పొలాలకు నీరుకూడా సమృద్ధిగా పెట్టడం అవసరమని సూచించబడింది.

ఇటీవల మట్టిలో ధాతువుల వృద్ధి క్షయాలను గురించీ, శాక సంబంధమైన బూజులూ వగైరా ఏర్పడడాన్ని గురించీ, పరిశోధనలు జరుగుతున్నాయి. ఏయే వ్యవసాయ పద్ధతులు అవలంబిస్తే, భూమిలో నత్రజని ఎలా వృద్ధి అయేదీ లేదా క్షీణించేదీ కూడా పరిశీలిస్తున్నారు. ఇంతవరకూ, ఈ విషయమై జరిపిన పరిశీలనలవల్ల, నైట్రోజన్‌తోపాటు పాస్ఫేటు ఎరువులు వేసేట్టయితే, భూమిలో నత్రజని పరిమాణమూ, భూసారమూ కూడా చాలావృద్ధి అవుతుందనీ, వట్టి నైట్రోజన్ తర్వాత గోధుమ వేసేకంటే లాగడ నూదించిన ప్రకారం చేస్తే గోధుమ పంట ఇబ్బడి ముబ్బడిగా పండుతుందనీ, తేలింది. భూమిలో సూక్ష్మజీవుల ఉనికికీ, ఫలసాయం పరిమాణానికీ గల సంబంధ శాంభవ్యాలను గురించి కూడా పరిశోధనలు జరిపి ఎన్నో ముఖ్యవిషయాలను కనిపెట్టడం అయింది.

రకరకాల ఎరువులు

1908—1909 వ సంవత్సరంనుంచీ, తింటే గింజలూ ఆకరాల పంటలకు రకరకాల ఎరువులు పట్చిచీ, రసాయన సంబంధమైనవీ—వాడుకూ, దీర్ఘకాలిక ప్రయోగాలనేకం నిరంతరంగా సాగిస్తూ వచ్చారు. ఈ ప్రయోగాలు ఎంతో ఫలప్రదమయాయి. కాయలు కాసే కొన్ని రకాల నైట్రోజన్ మొక్కలు పొలాల్లో నేసేట్టయితే, పశుగ్రాసం గానే కాకుండా, పట్చి ఎరువుగా కూడా వుపయోగపడతాయని శాస్త్రజ్ఞులు నూదించారు.

ఆకు స్వరూపాన్ని బట్టీ, పంట పరిమాణాన్ని అంచనా వేయడానికీ, ఏయే ఎరువులు వేయాలో నిర్ణయించడానికీ ఒక పద్ధతి కనిపెట్టారు. పైరు పూర్తిగా ఎదగక మునుపే, పుష్టికరమైన ధాతువులు గనక ఆకులలో చేరుకొని కడ్డకట్టుకు పోయేట్టయితే, గింజ ఎక్కువగా రాలదని తొలి పరిశోధనలవల్ల తేలింది. ఇక గోధుమ, మొక్కజొన్న, చెరకు పంటల విషయం తీసుకుంటే, పైర్లకు నీటినీ, పుష్టికరమైన ధాతువులనూ మట్టిలో నుంచీ లోనికి పీల్చుకొనే శక్తి, ఏయేగా ఎదిగే—సామర్థ్యం, కేవలం భూమియొక్క గుణగుణాలను బట్టే కాక, విశేషంగా, విత్తనాల రకాల మీదనూ వాతావరణమీదనూ ఆధారపడి వుంటాయని సూక్ష్మాన్వేషణగా కనుగొనబడింది.

బెల్లపు నీరునుంచీ బ్యుటనాల్, ఆసిటోన్‌లను ఉత్పత్తి చేయడానికి ఇటీవల ఒక ప్రత్యేకమైన విధానాన్ని కనిపెట్టి దానిని కేటేంటు చేశారు. ఒక నివాత పాత్రలో ఆవుపేడను మురగ చెట్టడం—ద్వారా పొయి క్రింద వంటకు వనికివచ్చే ఒకానొక రకం గ్యాసును తయారు చేయవచ్చును. అంతేగాక, ఆవుపేడలోనుంచి ఈ వాయువు పోయిన తర్వాత శేషించే పదార్థాన్ని ఎరువుగా వాడుకోవచ్చును, అది ఆవుపేడకన్నా సారవంతమైన ఎరువు అవుతుంది. గ్రామాలలో కూడా ఆవుపేడలోంచి ఇట్లా గ్యాసు తీయడానికీ, ఎరువు తయారు చేసుకోడానికీ, తగిన యంత్రం ఒకటి కనిపెట్టబడింది.

కొత్త కార్యక్రమాలు:—అమ్మోనియమ్ నైట్రేట్, అమ్మోనియమ్ క్లోరైడ్, యూరియా, అమ్మోనియమ్ సల్ఫేట్—నైట్రేట్, డై కాల్షియం పాస్ఫేట్, నైట్రోపాస్ఫేట్, అమ్మోనియమ్ పాస్ఫేట్, సింఘమ్. జి.సి.పాస్ఫేట్‌లవంటి కొన్ని కొత్తరకాల నత్రజని ఎరువులు ఫాస్ఫరస్ ఎరువులు పొలాలలో చల్లి, వాటి ప్రయోజనాలను ప్రత్యక్ష ప్రయోగాల ద్వారా పరిశీలించడం జరుగుతున్నది. సూపర్ పాస్ఫేట్, రాక్ పాస్ఫేట్లను కలిపి వాడడం, కాయధాన్యాలను ఆహార ధాన్యాలను పర్యాయక్రమంలో వెయ్యటం, ఆదిగాగల ప్రయోగాల ఫలితాలు కూడా పరీక్షించబడుతున్నాయి. భారత ప్రభుత్వం యొక్క, అమెరికా సాంకేతిక సహకార శాఖయొక్క, సంయుక్త పర్యవేక్షణ క్రింద, దేశం అంతటా వివిధ ప్రాంతాలలోనూ రకరకాల ఎరువులు చల్లి వాటి ప్రయోజనాలను పరిశీలించి, రైతాంగానికి వాటిని బోధపరచడానికి పెద్ద ఎత్తు కార్యక్రమం ఒకటి ప్రారంభించబడింది. ఈ కార్యక్రమం క్రింద ప్రస్తుతం, దేశం మొత్తంమీద నలభై కేంద్రాలలో ఇట్టి ప్రయోగాలు నిర్వహించబడుతున్నాయి.

ఈ కార్యక్రమంతోపాటు, నిర్ణీతమైన ఇరవై కేంద్రాలలో వివిధ రకాల ఎరువులనూ దీర్ఘకాలంపాటు వేడిపోకుండా నిలవ వుంచడానికి ఏ పద్ధతులు అనుసరించాలో ఏ జాగ్రత్తలు తీసుకోవాలో నిర్ణయించడానికీ, ఆయా రకాల ఎరువులను ప్రయోగిస్తున్న ప్రాంతాలలో భూసార పరీక్షలు జరపడానికీ, రసాయనిక పరీక్షలు కూడా సాగించడానికీ, రేడియో ధార్మిక ప్రక్రియ ద్వారా అనేక ప్రాంతపు భూములలోని భాస్వర సారాన్ని అంచించడానికీ, కృషి జరుగుతోంది.

—

గోలకొండ గ్రంథాలయం

ఉషః రెడ్డివిద్యార్థి వసతిగృహ 1954—55 సంచిక

రెడ్డి యువజనసంఘంవారు ప్రచురించిన ఈ ప్రథమ సంచికలో తెనుగు ఇంగ్లీషు వ్యాసములు. విమర్శలు, గేయములు చేర్చబడి యున్నవి. విద్యార్థుల రచనాప్రతిభకు అవకాశాన్నిచ్చే మరొక సంచిక తెలుపబడుట ఆహ్వానించదగిన విషయము. ఆకర్షణీయముగా తెలుపబడిన యీ శాలిసంచికను సిద్ధం చేసిన విద్యార్థి సంపాదకుల కృషి ప్రశంసనీయమైనదిగా నున్నది.

—

జైసోమనాథ్

మూలం: శ్రీ కె.ఎం.మున్షీ హిందీగ్రంథం అనువాదం: శ్రీ భండారు సదాశివరావు ప్రచురణ: భారతీయ విద్యాభవన్.

గుజరాతీ సాహిత్యంలో పేరుగాంచిన రచయిత శ్రీ కె. ఎం. మున్షీ. సాహిత్య రంగంలో వారి గొప్పదనం రాజకీయ రంగంకన్న యెంతమాత్రం తీసిపోదు. శ్రీ సర్దార్ వల్లభభాయిగా కీర్తిగాంచిన సుభాష్‌చంద్రుని సుభాష్‌చంద్రుని యీ నవలలో తెనుగు పాఠకులకు పరిచయం కలిగిస్తారు. ఇది జాగృతి పత్రికలో సీరియల్‌గా ప్రచురితమై యుండెను. స్వాతంత్ర్యానంతరం సోమనాథ్ పునర్నిర్మాణం జరిగింది. అందుచే యీ గ్రంథానికి విశేష ప్రాముఖ్యత యున్నది.

—

వారఫలాలు

శ్రీమదాచార్య రఘునాథ చక్రవర్తి

10-4-1955 ఆదివారమునుంచి 16 4-55 శనివారమువరకు

గ్రహగతి: వృషభంలో కుజుడు- మిథునంలో శేషుడు- కర్కాటకములో 10 నుంచి గురుడు తులలోశని- ధనుస్సులో రాహువు- కుంభములో శుక్రుడు- మీనములో బుధుడు, 13 వరకు రవి- మేషంలో 14 నుంచిరవి- తులా, వృశ్చిక, ధను, కర్కరములలో చంద్రుడు సంచరించెదరు.

మేషం:-

అశ్విని, భరణి, కృత్తిక 1 పా.

ఈవారము లాభముతో ప్రారంభమయి లాభముతో అంతమవుతుంది. సంతోషప్రదమైన కాలము. వ్యయము మూడురెట్లు అవుటమేకాకుండా దండుగలుకూడా ఉంటవి. సుఖమునుఅనిచ్చిన్నముగా ఉంటుంది. కాని అనారోగ్యము, సంతాపము ఉండగలవు, 14 నుంచి స్థానచలన లక్షణములున్నవి. 16 వతేదీ మంచిది. అశ్విని- వైద్యజ్యోతిష క్రయవిక్రయమూలక ధనలాభము. 13 ఇష్టమిత్రగోష్ఠి అనవసర ప్రసంగము. భరణి- గొప్పవారితో స్నేహము. 13 బంధుదర్శనము విచిత్రవస్తుదర్శనం. కృత్తిక- అకస్మాత్తుగా రాజసన్మానము 14 ఇష్టమిత్రగోష్ఠి ఇతరులవలనక్రమ.

వృషభం:-

కృత్తిక, 2,3,4 పా.

రోహిణి, మృగశిర 1, 2 పా.

ఈవారము ధనప్రాప్తితో ప్రారంభమయి వ్యాకులత్వముతో అంతమవుతుంది. సుఖసంతోషములు ఎడతెగకుండాఉంటవి. కాని అవమానము, ఖేదము, పొరబాటు ఆపదఉండగలవు 13 వరకు ఆరోగ్యము బాగుంటుంది. 14 నుంచి వ్యయంజాస్తి. 10,11,12 తేదీలు మంచివి. రోహిణి— యత్నించిన కార్యసాధనము. 10 ఇష్టమిత్రగోష్ఠి వింతవార్తలను వినుట. 14 బంధుదర్శనము దూరవార్తాశ్రవణము. మృగశిర- నూతన కార్యనిర్మాణము. 10 బంధుదర్శనం దూరవార్తాశ్రవణం, ఇష్టమిత్రగోష్ఠి ఘన కార్యప్రయత్నం. 15 ఇష్టమిత్రగోష్ఠి స్త్రీసల్లాపము.

మిథునం:-

మృగశిర, 3,4 పా.

ఆర్ద్ర, పునర్వసు 1,2,3పా,

ఈవారము ధనసాళముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. ధనలాభము, సౌభాగ్యము, శత్రుబాధ ఒనగూడుతవి. 13 వరకు కార్యములు జయప్రదముగా నెరవేరుతవి. 14 నుంచి ఆరోగ్యము బాగుంటుంది. కాని భయాందోళనలు, సంతాపము అనేవీడలుఉంటవి. 13,14 తేదీలు మంచివి. ఆర్ద్ర- పాపకార్యప్రయత్నము. 10 బంధు దర్శనము ధనవ్యవహారములో ఆలోచన. 11 ఇష్టమిత్రగోష్ఠి సాహసకార్యాచరణము. 15 బంధుదర్శనము శుభవార్తలను వినుట. పునర్వసు- వంచకులయిన మిత్రులవల్ల మోసము. 11బంధుదర్శనము ధనలాభము. ఇష్టమిత్రగోష్ఠి అన్యసహాయాపేక్ష 16 ఇష్టమిత్రగోష్ఠి వినోదక్రీడాసక్తి.

కర్కాటకము:-

పునర్వసు 4వ పా, పుష్యమి, ఆశ్లేష

ఈవారము ఆనారోగ్యముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. విఘ్నములున్నప్పటికి కార్యములు జయప్రదంగా నెరవేరుతవి- సుఖప్రదమయిన కాలము, కాని త్రిప్పట క్లేశము. అనారోగ్యం, భయం ఉండగలవు, 13 వరకు దరిద్రదశ. 14 నుంచి కార్యజయం ఇనుమడింపుతుంది. 15, 16లు మంచితేదీలు. పుష్యమి- కొత్త అప్రయత్న ధనలాభము 11 బంధుదర్శనము రాజజన సల్లాపము 12ఇష్టమిత్రగోష్ఠి స్వకార్యామోల్యము. 16 బంధుదర్శనము అన్యస్థలనివాసము. ఆశ్లేష క్రమఅధికము 12 బంధుదర్శనము అధిక వ్యయం.

సింహమం:-

మఘ, పుబ్బ, ఉత్తర 1 పా.

ఈవారము లాభంతో ప్రారంభమై ధనప్రాప్తితో అంతమవుతుంది. సంపద ఒకవంక, ధనసాళముకొకవంక, సుఖముకొకవంక, దుఃఖముకొకవంక, సంతోషముకొకవంక క్లేశముకొకవంక ఇట్టికీడు ఉంటుంది. 13 వరకు ఆరోగ్యంబాగుగాఉండదు. 14 నుంచి దరిద్రదశ ప్రారంభమవుతుంది. 15,16 తేదీలు మంచివి. మఘ— సర్కారువారి ఉద్యోగమునందు కొద్దిగామనస్తాపము. 13 ఇష్టమిత్రగోష్ఠి కలసివచ్చినపనిచేయుట. పుబ్బ- నూతన వ్యాపారప్రయత్నము, 13 బంధుదర్శనం నష్టద్రవ్యలాభము. ఉత్తర- సర్కారువారి ఉద్యోగమందు ధనలాభము. 14 ఇష్టమిత్రగోష్ఠి శరీర పీడ.

కన్య:-

ఉత్తర 2, 3,4 పా.

హస్త, చిత్త 1, 2 పా.

ఈవారం వ్యయంతో ప్రారంభమై నష్టముతో అంతమవుతుంది. లాభప్రదమయిన కాలము. అయినను అనారోగ్యము, వ్యసనము, క్లేశము, కలహము, హాని, ఎడతెగని వ్యయము ఉంటవి. 11,12 తేదీలు మంచివి. హస్త- మిత్రజనునితో కార్యసాధనం. 10 ఇష్టమిత్రగోష్ఠి ధనవ్యయం. 14 బంధుదర్శనం యత్నీకృత కార్యసాధ్యము. చిత్త- విచిత్రకార్యదర్శనం. 10 బంధుదర్శనం ధననిక్కచ్చి ఇష్టమిత్రగోష్ఠి కార్యసైకల్యం. 15 ఇష్టమిత్రగోష్ఠి శయ్యాభోగము.

తుల:.

చిత్త 3,4 పా,

స్వాతి, విశాఖ 1,2,3 పా.

ఈవారము సుఖముతో ప్రారంభమయి అనారోగ్యంతో అంతమవుతుంది. ఆభరణప్రాప్తి యుండగలదు. సుఖం ద్విగుణీకృతముగా ఉంటుంది. కాని కలహమువల్ల భీతి, ధనసాళము అనే చెడుఉంటుంది. 13 వరకు శత్రువులకు నాశము, 14 నుంచి అనారోగ్యము ప్రారంభమవుతుంది. 13,14 బంధుదర్శనం స్వాతి- లాభము మించిన ధనవ్యయం 10 బంధుదర్శనము నిర్హేతుకశత్రుత్వం 11 ఇష్టమిత్రగోష్ఠి కార్యాటంకము 15 బంధుదర్శనము నాట్యదర్శనము. విశాఖ— అకస్మాత్తుగా ధనవ్యయం. 11 బంధుదర్శనము సత్పురుష సహవాసము. ఇష్టమిత్రగోష్ఠి కామచింత. 16 ఇష్టమిత్రగోష్ఠి స్వేచ్ఛావిహారము.

వృశ్చికము:-

విశాఖ 4వపా, అనూరాధ జ్యేష్ఠ

ఈవారం వ్యయంతో ప్రారంభమై లాభంతో అంతమవుతుంది. శుభప్రదమైనకాలం. సంతానంవల్ల మేలుఉంటుంది. కాని కలహములు రెట్టించుటదరిద్రదశ, శోకం, హాని ఉండగలవు. 13వరకు మనస్సుస్థిమితముగా ఉండదు. 14 నుంచి శత్రువులు నశించిపోతారు. 15,16లు మంచితేదీలు. అనూరాధ- ఆత్మబంధు విరోధం 11 బంధుదర్శనము పుణ్యకార్యాచరణ, 12 ఇష్టమిత్రగోష్ఠి శుచియైన వస్త్రధారణ. 16 బంధుదర్శనము ధనలాభం. జ్యేష్ఠ- ప్రాణమిత్రులతో వైరం 12 బంధుదర్శనం కృషి విషయమై ఆలోచన.

ధనుస్సు:-

మూల, పూర్వాషాఢ,

ఉత్తరాషాఢ 1 పా

ఈవారం ప్రమోదంతో ప్రారంభమయి వ్యయంతో అంతమవుతుంది. శుభప్రదమైనకాలం. లాభంద్విగుణీకృతంగాఉంటుంది. సౌఖ్యం ఎడతెగకుండా ఉంటుంది, కాని శుభాశీభీతి హానిఉండగలవు 13 వరకు లోకుల దృష్టిలో చులకన అవడం ఉండగలదు- 14 నుంచి చిత్తచాంచల్యం ప్రారంభమవుతుంది. 13,14 తేదీలు మంచివి. మూల- ధనవిషయమై ప్రయత్నము, 13 ఇష్టమిత్రగోష్ఠి నీచకార్యాసక్తి. పూర్వాషాఢ- మిత్రజన వశకార్యానుకూలత. 13 బంధుదర్శనం సాధుజనసందర్శనం. ఉత్తరాషాఢ- యత్నీకృత కార్యదక్షత్వం. 14 ఇష్టమిత్రగోష్ఠి శరీరశ్రమ.

మకరం:-

ఉత్తరాషాఢ 2,3,4 పా,

శ్రవణం, ధనిష్ఠ 1,2 పా.

ఈవారం లాభంతో ప్రారంభమై సుఖంతో అంతమవుతుంది. ఆరోగ్యం మేలుగా ఉంటుంది. భాగ్యప్రదమైన కాలమే కాని వ్యయం ఎడతెగకుండా ఉంటుంది. సంతోషం అవిచ్ఛిన్నముగా ఉంటుంది- వైరం, హానిఉన్నా కాటిల్యంవల్ల తప్పుకో గలుగుతాయి- 18 వరకు లాభదాయకమైన రోజులు. 14 నుంచి లోకులదృష్టిలో చులకన కావటం ప్రారంభమవుతుంది. 10,11,12 తేదీలు మంచివి. శ్రవణం— వ్యాపారాది ఉద్యోగమూలక ధనలాభము- 10 ఇష్టమిత్రగోష్ఠి కార్యం. 14 బంధుదర్శనం సంఘములో గౌరవము. ధనిష్ఠ- స్వాధికారాభివృద్ధి- 10 బంధుదర్శనం మనశ్చాంచల్యము- ఇష్టమిత్రగోష్ఠి చంచల మనస్సు 15 ఇష్టమిత్రగోష్ఠి ఉల్లాసం.

కుంభం:-

ధనిష్ఠ 3.4 పా,

శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పా.

ఈవారం వ్యాకులత్వంతో ప్రారంభమై వ్యయంతో అంతమవుతుంది- ధనలాభం ఇనుమడించి యుంటుంది- ఆరోగ్యం మేలుగాఉంటుంది. కుటుంబ పీడ. క్లేశము. దుఃఖము, కత్రుభయముఉండగలవు- 13 వరకు భయము. 14 నుంచి సంపద్యోగం కలుగగలవు. 11,12 తేదీలు మంచివి- శతభిషం- ప్రయత్నముతో కార్యసాధనం- 10 బంధుదర్శనం రాజవార్తా సంగమము- 11 ఇష్టమిత్రగోష్ఠి ఉష్ణము లేక జ్వరపీడ 15 బంధుదర్శనము లాభకారులను మనుష్యులతో మాట్లాడుట- పూర్వాభాద్ర నీచజన విపరీత భోగసౌఖ్యహాని- 11 బంధుదర్శనం సుఖభోజనము ఇష్టమిత్రగోష్ఠి తొందరపనులు 16 ఇష్టమిత్రగోష్ఠి కేళివిలాసము-

మీనం:-

పూర్వాభాద్ర 4వ పా,

ఉత్తరాభాద్ర, రేవతి-

ఈవారం వ్యయంతో ప్రారంభమయి ప్రమోదంతో అంతమవుతుంది- ఐశ్వర్యప్రదమయి నకాలం లాభము అవిచ్ఛిన్నంగా ఉంటుంది- సంపద్యోగము ఒనగూడుతుంది- అయినా విరోధము, కీడు, నిర్బంధపరిస్థితి, దుఃఖము ఉండగలవు- 13 వరకు చలనసూచనలు ఉంటవి- 14 నుంచి భయము 13, 14 తేదీలు మంచివి- ఉత్తరాభాద్ర- కుత్సితాన్న భోజనము అమితాహార భక్షణము- 11 బంధుదర్శనం మధుర పదార్థభక్షణము- 12 ఇష్టమిత్రగోష్ఠి ఉత్సాహం 16 బంధుదర్శనం మతిమరుపు- రేవతి— రాజకీయాది వ్యవహారములచేత ధనవ్యయం- 12 బంధుదర్శనము అన్యకులజాలంతో పరిచయము- మిత్రగోష్ఠి కార్యం. 14 బంధుదర్శనం సంఘములో గౌరవము, ధనిష్ఠ- స్వాధికారాభివృద్ధి- 10 బంధుదర్శనం మనశ్చాంచల్యము- ఇష్టమిత్రగోష్ఠి చంచల మనస్సు 15 ఇష్టమిత్రగోష్ఠి ఉల్లాసం.

స్కెచ్:

'పల్లెప్రయాణం'

రచన: ప.గో

గోపాలం ఓ కమిటీ ఆఫీసులో గుమస్తాగా చేరాడు. ఊరిచివరఉన్న తన యింటినుండి ఉదయం ఎనిమిది గంటలకు నూడేలుబిగి మాసికలువేసిన చించిపోటు గుడ్ ఇయరుకంపిని ధర్మమంటూ పోటాపోటీల్ల రబ్బరుచెప్పులు తొడుగుకొని ఆఫీసుకు పోశేవాడు. తిరిగి సాయింత్రం ఏడు గంటలకు పురపాలక సంఘంవారి ధర్మమా అంటూ విద్యుద్దీపాల వెలుగుచూచి యింటికి జైలుదేరేవాడు. ఇంత బండచాకిరి చేసినా మేనేజరు మెప్పుపొందిన రోజులు శూన్యమనే చెప్పాలి. ఇందుకు కారణమంటారా? మేనేజరుకూ? నాల్గు వందల పైదెబ్బలకు జీతం. కమిటీవైపు నుంచి సర్వాధికారం. ఏ జన్మపుణ్యఫలితమోకాని పిల్లజెల్లలంటూ లేవు? భార్యతప్ప. ఆదివారాల్లాంటి సెలవు రోజుల్లోకూడా మిగతా రోజులమాదిరే పని చేయాల్సి వచ్చేది. అసలు ఆదివారాల్లాంటి సెలవలు, విశ్రాంతి కొరకు కావట. మిగతారోజులలో సాయింత్రం ఏడు గంటలవరకు చేయగా మిగిలిన పనిని పూర్తిచేయుట కొరకు నియమించబడ్డవని, నిర్వచించే మేనేజరు మెప్పు. గోపాలం కాందశీకపోయాడంటే అంతగా ఆశ్చర్య పడవలసిన విషయం కాదనుకుంటా. ఎంత చేసినా చీవాట్లుమాత్రం ఎన్నడూ తప్పవు. ఈ విధంగా నాల్గు సంవత్సరాలు కాలచక్రంలో కలిసిపోయినై.

"గోపాలం ఎటువంటి పాపిష్టి రోజున పట్టణ ప్రాంగణంలోకి అడుగిడాడో కాని ఎప్పుడు యింట్లో ఎవరికో ఒకరికి అనారోగ్యం, మందుసీసాయింట్లో కరువుపించనిరోజులు వ్రేళ్ళ మీద లెక్కపెట్టవచ్చు. వచ్చే ముప్పై రూపాయల జీతంలో ప్రతినెలా మూడవభాగం డాక్టరుకుపోను, మిగతా యిరువై రూపాయలలో తన భార్యా, యిద్దరు పిల్లలు కొత్తం నలుగురు బ్రతకాలి. ఇరవైరోజులు అంతంత మాత్రంగా గడిచేవి. మిగతా పదిరోజులు బడుగుల్లుకెచ్చో లేక అప్పుతెచ్చో గడుపాల్సివచ్చేది. బహుకాల పరిబ్రహ్మణం తరువాత ఓ రెండు రోజులుసెలవు తీసుకొని స్వగ్రామమైన పల్లెప్రయాణమయ్యాడు. తన పుట్టిపెరిగిన పల్లె జీవితప్రమధురస్మృతులు హృదయంలో పరుగులు తీస్తున్నవి. గత నాలుగు సంవత్సరాలుగా ఎన్నడూలేని అపూర్వానందం నేడు గోపాలం ముఖంలో ప్రస్ఫుటమౌతున్నది. నిందార్హంగా జైలులోపడి, తిరిగి నిందితుడు కాదని జైలునుండి విడుదలైన ఖైదీలా త్వరాత్వరగా ప్రయాణించి స్వగ్రామం చేరుకున్నాడు? అక్కడ తనదంటూ ఏమిలేని కారణాన తన బంధువుల గృహానికెళ్ళాడు. గోపాలం రాకను పురస్కరించుకొని ఎంతో ఉత్సాహాన్ని వాత్సల్యాన్ని చూపారు? బంధువులు భార్యాపిల్లల్ని గురించిన కుశల ప్రశ్నలడిగారు? భోంచేసిన పిమ్మట ఓ నులక మంచంమీద మేనువాల్చాడు గోపాలం?

'సాధారణంగా పల్లెలలో ఎవరింటికైనా బంధువులు వచ్చారంటే గ్రామస్థులు గుంపులు గుంపులుగావచ్చి చూచిపోతుంటారు? అటువంటి స్థితిలోపుట్టి పెరిగిన దొరాయె, గోపాలం వచ్చాడని బాల్యమిత్రులంతా ఉత్సాహంలో గోపాలంవద్దకొచ్చారు? పది గిమిపాలపాటి మిత్రులంతా ఇష్టాగోష్ఠిగా మాట్లాడుకున్నారు? గోపాలంను ఉద్దేశించి ఓ మిత్రుడు ఆ బస్తీలో ఉండి, నానాఅవస్థలు పడుతూ కాలం గడిపేదానికంటే మా మాదిరే ఇక్కడ బ్రతుకలేవూ? అందులో కాస్తోకూస్తో చదువుకున్న వాడవు. మన ఊళ్ళో పిల్లలికి ఓ నలుగురిని ఒకచోట కూర్చోబెట్టి ఒకింత అక్షరజ్ఞానం కలుగజేశావంటే అక్కడదొరికే ముప్పై రూపాయలు యిక్కడమాత్రం దొరుకవూ? ఒక్కజీమాత్రం నిజంబాబూ? మీ బస్తీలో కనుపించినంత మంది డాక్టర్లూ విపరీత విచిత్రపు జబ్బులు మచ్చుకైనా కనుపించవు? అను మిత్రుడు అంటుండగానే తనను నిత్యం సతమతం చేస్తున్నది ఆఫీసు వైఖ్యాళి. నిత్యం తనమీద అధికారం చెలాయించే మేనేజరూ, తన సంపాదనలో మూడవ భాగం హరిస్తున్న డాక్టర్లూ గోపాలం స్మృతిపథంలో ఒకజీవెంట మరొకటి కనుపించసాగినవి. ఒకనాటి సంఘటన హృదయాన్ని కలిచివేస్తున్నది.

'గోపాలం కుమార్తెకు జబ్బుచేయగా డాక్టరువద్దకు తీసుకెళ్ళాడు. 3 రూపాయల పన్నెండు అణాలు ముడుపు చెల్లించుకొని మందుతీసుకున్నాడు. అవి చలిజ్వరాలు రోజులు, తీసుకు చాయుత్ప్రచురంగా వస్తున్నది. చలి గాలిని భరించలేక ఓ ఎనిమిదేండ్ల అమ్మాయి నెత్తిమీదుగ

వాణిజ్యవ్యాపారాలు

గుబ్బాబుచ్చయ్యగారి
వెంకటేశం - జ్యోతిష్య ఏజంటు
(కర్నూలు జిల్లా)

హైదరాబాద్ 9-4-1955

120 శేర్ల వల్లా ఒక్కంటికి

పత్తి	120-0-0 164-0-0
వెనక్కు	23-0-0 25-0-0
దొడ్డు తియ్యం	29-0-0 33-0-0
సెంట్లు	35-0-0 37-0-0
సాంబర్లు-రాత్రి	39-0-0 40-8-0
సాంబర్లు	45-0-0 55-0-0
నూకలు	20-0-0 23-0-0
గొట్టె తియ్యం	29-0-0 30-0-0
కందులు పెద్దవి	23-0-0 24-12-0
కందులు చిన్నవి	21-0-0 21-5-0
మినుములు	34-0-0 35-5-0
లంకలు	18-0-0 18-4-0
పెసలు	19-2-0 20-0-0
ఉలవలు	14-0-0
జొన్నం	26-0-0 31-0-0
తెల్లజొన్నలు	16-0-0 20-0-0
బారవ శాయలు	90-0-0 125-0-0
అల్లిగడ్డ కొత్తది	5-0-0 8-0-0
చింతపండు	24-0-0 30-0-0
జీలకర్రలు	21-0-0 21-4-0
తెల్లనువ్వులు	50-0-0 58-0-0
ఇలాతివలుకు చిన్నది (నం 1 కి)	31-8-0
బోధన్ శక్కరి (నం 1 కి)	87-8-0
అముదాలు	24-4-0 21-10-0
పెద్దకందిపప్పు	33-0-0 34-0-0
చిన్న కందిపప్పు	27-0-0 28-8-0
శనగపప్పు	26-0-0 26-8-0
పెసరపప్పు	38-0-0 39-0-0
జీలకపప్పు	55-0-0 56-0-0
లంకపిండి	26-8-0

16 శేర్ల మణుము

ఖనియాలు	7-8-0 8-0-0
మెంతులు	8-0-0 8-4-0
జీలకు	3-8-0 4-0-0

12 శేర్ల మణుము

అల్లం	6-8-0 7-8-0
యాలిగడ్డ	1-8-0 3-0-0
పల్కాసూని	9-0-0

40 శేర్ల మణుము

నెయ్యి	100-0-0 110-0-0

[illegible] ఈరోజు అయిన [illegible] నుండి నామ. గిట్టినవర్తకులు [illegible] తెప్పించుకోవచ్చును.

జనపదాలు

4 వ పేజి తరువాయి

మే 16 వ తేదీన మధ్యప్రదేశ్‌లో కిందేవాహీవద్దనూ, శిక్షా కేంద్రాలతో సహా ప్రాథమిక అభివృద్ధి పొరిజెక్టులు మొత్తం అయిదు నెలకొల్పబడ్డాయి; ఒక్కొక్క ప్రాజెక్టుక్రింద 100 గ్రామాలు చేర్చబడ్డాయి. ఇవి కాక ఈ క్రింది రాష్ట్రాలలో మరో 10 ప్రాథమిక అభివృద్ధి ప్రాజెక్టులను (వందేసి గ్రామాలకలిసి ఒక్కొక్క) ప్రాజెక్టు చొప్పున ప్రారంభించడమైంది. ఈ ప్రాజెక్టు స్థలాలు ఇవి: రాంగియా (అస్సాం); పాట్నా (బీహారు); కేంద్ర పరా (ఒరిస్సా); మాయూర్‌భంజ్ హిమాచల్ ప్రదేశ్); భాడ్సక్ (పెప్సూ); కాకట్పల్లి (హైదరాబాదు); మ్హో (మధ్యభారత్) ఒబైదుల్లాగంజ్ (భోపాలు), నాగాంగ్ (వింధ్యప్రదేశ్); మావేలికర (తిరువాన్కూర్-కొచ్చిన్.

సర్వతోముఖాభివృద్ధి

భారతదేశం జనాభాలో సూటికి 80 వంతులు గ్రామీణులే; జనపదాలను అభివృద్ధి చేయడంవల్లనే దేశ ఆర్థికాభివృద్ధి సాధ్యం అవుతుంది. పంట దిగుబడి పెంచడం ఈ కార్యక్రమంలో ముఖ్యాంశంగా వుండాలి. అయితే, వ్యవసాయాభివృద్ధికి తోడు పయోజన విద్య, గ్రామ పారిశుద్ధ్యం వంటి ఇతర కార్యకలాపాలు కూడా సాగిస్తూ, జనపదాలను సర్వతోముఖంగా అభివృద్ధి చేయడం ప్రభుత్వం యొక్క లక్ష్యం. ఈ కార్యక్రమాల నిర్వహణకు బహుళార్థ సాధకులైన గ్రామసేవకులకు తర్ఫీదుచేసే ఉద్దేశ్యంతో దేశంలో పైన సూచించిన ప్రదేశాలలోనే కాక ఇంకా అనేకచోట్ల ఇటీవల శిక్షాకేంద్రాలు ప్రారంభించబడ్డాయి. ఈ గ్రామసేవకుల ద్వారా ఆధునిక వ్యవసాయ శాస్త్ర పరిశోధనా ఫలితాలను రైతుకు అందజేసి అధికోత్పత్తికి ప్రభుత్వం దోహదం చేస్తున్నది.

ప్రాథమిక అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రత్యేకంగా కొంతధనం కేటాయించబడింది. ఇందుకు తోడు అధికాహారోత్పత్తి కార్యక్రమాల తాలూకు నిధులనుంచి కూడా డబ్బు పడపడపా ఈ ప్రాజెక్టుల నిమిత్తం అవసరంగా గ్రాంట్లు మంజూరు చేయబడుతున్నాయి. 1952 అక్టోబరులో ప్రారంభించిన కమ్యూనిటీ ప్రాజెక్టుల కార్యక్రమాన్ని నిర్వహించడానికి ప్రథమ పంచవర్ష ప్రణాళిక కాలంలోనే అనగా 1950 లోగా, అనేకమంది పెద్ద ఉద్యోగస్థులు కాక 15000 మందిపైగా గ్రామసేవకులు కావలసివుంది. ఈ మొదటి ఏళ్ళలో జాతీయ వికాస కార్యక్రమం దేశంలో దాదాపు నాల్గో వంతు భాగానికి విస్తరింపజేయబడుతుంది. ఈ సిబ్బందిని తర్ఫీదు చేసే కార్యక్రమం ఆహార వ్యవసాయశాఖవారి చేతిమీదుగా నిర్వహించబడుతోంది. ఈశాఖవారు ఈ క్రింద నూదించిన విధంగా దేశంలో మరికొన్ని ప్రాంతాలలో అదనంగా మరో 35 శిక్షా కేంద్రాలను ఇటీవల నెలకొల్పారు. ఆ శిక్షా కేంద్రాలివి:- సామర్లకోట, గోపన్నపాలెం (ఆంధ్ర) జోర్హాట్, భూపిపరా (అస్సాం); పాట్నా, ముజఫర్‌పూర్, రాంచీ (బీహారు); బైరాగడ్ (భోపాలు); మంజ్రీ, ధార్వార్ (బొంబాయి); మోహో బా (హిమాచల్ ప్రదేశ్); హిమాయత్‌సాగర్ (హైదరాబాదు); అంత్రీ (మధ్యభారత్); పావార్ భేడా చేరుల్ (మధ్యప్రదేశ్); గాంధీగ్రాం, పర్లీ, భవానీసాగర్ (మద్రాసు); బోలాంగిర్ ఒరిస్సా (పెప్సూ); బాటలా, నిలో (పంజాబ్); కోటా, శివగంజ్ (రాజస్థాన్); జునాగడ్ (సౌరాష్ట్ర); కొట్టరకారా (తిరుకొచ్చి), లవ్వాంగ్, హువల్బాగ్, ఘూజీపూర్, బులాంద్‌షార్, గోరఖ్‌పూర్ (ఉత్తర ప్రదేశ్); పురియా 1, పురియా 2. ఛిన్సూరా (పశ్చిమ బెంగాల్). ఇవి కాక జమ్మూ కాశ్మీర్‌లో ఒకటి స్థాపించబడింది. మరో మూడు కేంద్రాలు మధ్యప్రదేశ్, మైసూరు, హైదరాబాదు రాష్ట్రాలలో త్వరలోనే నెలకొల్పబడుతాయి.

ఈ అన్ని శిక్షణ కేంద్రాలలోనూ గ్రామసేవకులకు వ్యవసాయం, ప్రజారోగ్యం, విద్య, పశుసౌర్యం, సహకారం, పంచాయతీ పరిపాలన, గృహనిర్మాణం మొదలైన వివిధ విషయాలలో శిక్షణ యివ్వబడుతుంది.

1955 ఫిబ్రవరి మాసాంతంనాటికి 765 మందికి ఈ విధంగా శిక్షణ యివ్వబడింది. వివిధ కేంద్రాలలోనూ ఇప్పటికీ మరో 2106 మంది శిక్షణ పొందుతున్నారు. ఈ 41 కేంద్రాలలో 22 కేంద్రాలు రోజూ రెండేసి అంచెలమీదపని చేస్తున్నాయి. 19 కేంద్రాలు ఒక అంచెమీద పనిచేస్తున్నాయి. వీటిల్లో సంవత్సరానికి (కాం 8) మందీ, వాటిల్లో సంవత్సరానికి 80 మందీ చొప్పున గ్రామసేవకులు తర్ఫీదు చేయబడుతున్నారు.

వ్యవసాయంలో శిక్షణ

గ్రామసేవకులు జాతీయ వికాస కార్యక్రమ శిక్షా కేంద్రాలలో ఆరు నెలలపాటు యథావిధిగా తర్ఫీదుపొందే ముందు ఒక వికాసపాటు వ్యవసాయంలో శిక్షణ పొందాలని నిర్ణయించబడింది. ఇందుకోసం ఈ జాతీయ వికాస కార్యక్రమ శిక్షాకేంద్రాలకు తోడు కొత్తగా మరో 55 ప్రాథమిక వ్యవసాయ పాఠశాలలు" మంజూరు చేయబడ్డాయి. ఈ 55 పాఠశాలల్లో 22 పాఠశాలలను జాతీయ వికాస కార్యక్రమ శిక్షాకేంద్రాలకు అనుబంధంగా నిర్వహించాలనీ, మరో 22 పాఠశాలలను విడిగా ఏర్పాటు చేయాలనీ ఆయా రాష్ట్రాలలో ఇదివరకే నిర్వహించబడుతున్న 12 పాఠశాలలను తగువిధంగా అభివృద్ధిపరచాలనీ నిశ్చయింపబడింది. కాగా ఈ మంజూరైన 55 పాఠశాలల్లో 43 పాఠశాలలు అప్పుడే నెలకొల్పబడ్డాయి. తక్కినవిగూడా ఈ సంవత్సరాంతంలోగా ప్రారంభించబడతాయి.

ఈ 55 స్కూళ్ళలో 3 స్కూళ్లు ఆంధ్రరాష్ట్రంలో. సామర్లకోట, నందాల, భాపట్లసద్ద నెలకొల్పబడ్డాయి హైదరాబాదులో హిమాయత్‌సాగర్, పర్భాణీలవద్ద రెండు స్కూళ్లు. అస్సాంలో 4 స్కూళ్ళు, బీహారులో 7 స్కూళ్లు, పశ్చిమ బెంగాలులో 5 స్కూళ్లు నెలకొల్పబడ్డాయి.

ఇది ఇలావుండగా ఒక ఇరవై జాతీయవికాస కార్యక్రమశిక్షా కేంద్రాలలో పడ్రంగం, కంసాలి వృత్తులలో కూడ శిక్షణ ఇవ్వడానికి కొత్తగా కార్ఖానాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. పోతే ఒక ఇరవైఐదు కేంద్రాలలో గ్రామపేవికలను తర్ఫీదు చేయడానికి గృహవిజ్ఞాన శాఖలుకూడ అనుబంధించ బడుతున్నాయి.

వ్యవసాయ పట్టభద్రులు గ్రామీణాభివృద్ధికి తోడ్పడగలందులకై కొన్ని వ్యవసాయ కళాశాలలో జాతీయ విస్తరణ, కార్యక్రమాలలో విద్యార్థులకుప్రత్యేక శిక్షణ ఇవ్వబడుతుంది. ఈశిక్షణ సౌకర్యాలు ప్రస్తుతం ఒక అయిదు కళాశాలల్లో మాత్రమే ఏర్పాటుచేయబడుతున్నాయి.

ప్రథమ పంచవర్ష ప్రణాళికక్రింద 15000 మంది గ్రామసేవకులు కావలసివస్తే, రెండవ ప్రణాళికక్రింద 53000 గ్రామసేవకులు కావలసిస్తారు. భారత ప్రభుత్వ ఆహార వ్యవసాయశాఖవారు లోగడ గడించిన అనుభవంతో ముందు కర్తవ్యాన్ని నిర్వహించడానికి అప్పుతీసుకు ప్లానులు తయారు చేసుకుంటున్నారు.

జాతీయ వికాస కార్యక్రమ శిక్షా కేంద్రాలు భారతదేశంలో ఈవిధంగా రానురానూ జనపదాల అభివృద్ధికి ఒక ముఖ్య సాధనంగా తయారు అవుతున్నాయి. గ్రామసేవకులలో సేవాభావాన్ని పెంపొందించి భారతదేశంలోని కోటానుకోట్ల జానపదులకు మిత్రులుగా మార్గదర్శకులుగా వ్యవహరించగల ప్రజ్ఞాపరిజ్ఞానం వారికి కలుగజేయడమే ఈ శిక్షా కేంద్రాల లక్ష్యం,

కాశ్మీర్ కళలో నూతన రీతులు

పని తనానికీ, కళా కౌశలానికీ, సిద్ధహస్తులైన కాశ్మీర్ చేతిపనివారు జగత్ప్రసిద్ధులు. నమూనాలు నగీషీలూ, చిత్రాలకు రూపురేఖలూ తీర్చిదిద్దడంలోనేమి, రంగులను పొందికగా ఏర్చి అమర్చడంలోనేమి, కాశ్మీర్ కళాకారుల తర్వాతనే ఇతరులను చెప్పాలి. వీరి చేతిలో తయారైన ప్రతివస్తువుకూ ఏదో వైలక్షణ్యం ఒక ప్రత్యేకమైన ఆకర్షణ వుంటాయి. ఇటీవల వారి ప్రతిభ, కళాకౌశలం, అనుపూర్వికమైన రీతులను పెడతోవకిక్కి, కొత్త తీరుతెన్నులు పడుతున్నాయి. రాష్ట్రప్రభుత్వం యొక్క పోషణ ప్రోత్సాహాలవల్ల చేతివృత్తులవారు ఇప్పుడిప్పుడు తమ రచనలలో లేదా నూతన కళాసృష్టులలో కొంగొత్త నమూనాలను పోకడలను ప్రవేశపెడుతున్నారు. ఈ నూత్న సంప్రదాయంవల్ల వీరు తయారు చేసే వస్తువులలో ఇదివరకు లేని ఒక సరళ సౌందర్యం అపూర్వమైన లాలిత్యం ఉత్పన్నమౌతోంది. వారిలో వున్న కళాపిపాస ఈ విధంగా ఉద్బుద్ధమై నూతనోత్తేజంతోనవ్యమార్గాలలో ప్రవహిస్తోంది. కాని ఇందులో గమనించవలసిన ఒక చిత్రం ఏమిటంటే, కాశ్మీర్ కళాకారుల జీవితం అల్లకల్లోలమై వారు సుహృదురవస్థలకు గురి అవుతున్న తరుణంలోనే, ఈ నూత్న రీతులు ప్రాదుర్భవించాయి. పాకిస్తాన్ దుండగీళ్లు కాశ్మీర్ లోయపై దండెత్తివచ్చి, ఆ సుందర నందనవనాన్ని విధ్వంసం చేస్తున్న కొద్దీల్లో, కాశ్మీర్ కళాకారులు పాతరీతులను పరిత్యజించి నూతన ప్రయోగాలకు ఉపక్రమించారు. వివిధభంగిమలల్లో చిత్రించిన నీగోల పడవలూ, విదేశాలలో నివసించే పశుపక్ష్యాదుల బొమ్మలూ, మొదలైన వింతవింత కొంగొత్త నమూనాలను ఈ కళాకారులు ప్రవేశపెట్టారు. ఇలా కొత్త నమూనాలశోధన అన్వేషణ ప్రారంభించడంతోపాటు, అనుపూర్వకమైన రీతులలోనే కొత్త జీవంపోసి, కొత్త మెరుగులు దిద్దిడం మొదలు పెట్టారు.

జరీ జల్తారు పని, కొయ్య చెక్కడపు పని, కాగితపు గుజ్జుతో వస్తువుల తయారీ ఈ రకరకాల చేతి పనివృత్తుల్లోనూ కూడా ఎంతో జటిలమైన శ్రద్ధతో కూడిన పనివాడితనం పూర్వపు నమూనాలలో ప్రదర్శితమయ్యేది. ఇప్పుడు కొత్త నమూనాలలోఅపూర్వపు జటిలత, కుటిలతపోయి, సరళత గంభీరత ప్రవేశించాయి. ఒక్కసారి అంతా కళ్లు చేసుకొని, వికటాకారాలతలు పూజలు చెక్కవలసిన విధాయకం ఇప్పుడు తప్పింది. అనవసరమైన చెక్కులూ డొంకతిరుగుళ్ళూలేని నమూనాలతో సూటిగా సరళంగా దృష్టిని ఆకర్షించే రమణీయవస్తువులను బారెడుడు తయారు చేస్తున్నారు. పూలసజ్జలూ, దీపాచ్ఛాదనలూ, అందాలు చిందే ఒంటరి పక్షుల బొమ్మలతో నయనానందంగా తయారించబడుతున్నాయి. ఈ నవ్య కళారీతులలో వస్తువులను నిర్మించడానికి శ్రమ తక్కువ పడాలి. కాని రసికత్వం ఎక్కువకావాలి. ఎరకోసం పొంచివున్న లకుముకి పిట్ట, అగ్రోటు చెట్టు కొమ్మమీదవాలినవడ్రంగి పిట్ట, ఎగురుతున్న పక్షులు గుంపు, పడవ నడుపుతున్న సరంగు. ఇట్టి నమూనాలు ఇటీవల తరచు అయాయి. ఈ చిత్రాల్లో కళానైపుణ్యంఉట్టిపడుతూ, సామాన్యంగాచూచే ఈనైసర్గికదృశ్యాల లోనే ఒక విశిష్టత అపూర్వమైన ఆకర్షణ మనకు గోచరించేట్టు చేశాయి. సాధారణ దృశ్యాలనే సరళంగా అపూర్వమైన రసికతా దృష్టితో, కాశ్మీర్ కళాకారులు చిత్రించడానికి పూనుకోవడంవల్ల కాశ్మీర్ కళలో ఇప్పుడు ఒక నవశకనం నూతనోత్తేజం భాసిస్తున్నాయి.

గ్రంథాలయ వసంతోత్సవములు

(శ్రీ పాతూరి నాగభూషణం, కార్యదర్శి ఆంధ్ర దేశ గ్రంథాలయ సంఘం)

పదిమందికి సంబంధించిన పనికి ప్రచారం చాల అవసరం. ప్రచారలోపం మూలంగానే నేడు మన గ్రంథాలయాలు నిర్జీవముగ తయారైజనాన్ని ఆకర్షించలేకపోతున్నవి. గ్రంథాలయ ప్రచారానికి రకరకాల ప్రణాళికలున్నవి. ఇందులో ఉత్సుకతగా తలదన్నదగినవి కొన్ని, ఎవరికి వారేర్పాటు చేసుకోదగి కొన్ని, ప్రాంతీయ సంఘాలు నడపవలసినవి కొన్ని స్థానికంగా వున్న సంస్థలు నిర్వహించవలసినవి కొన్ని. ఈ రెండురకముల సంస్థలు పరస్పర సహకారంతో ఉభయులకు ఉపయోగకరంగా ఉండేటట్లు నడుపుకొనుటకు వీలుగా ఏర్పాటు చేయబడినవి. గ్రంథాలయ వసంతోత్సవాలు.

చైత్ర వైశాఖ మాసములు వసంత ఋతువు. ఇట్టి సంతోషసమయమున, ప్రజల దిరాకు కాలమున సంఘాభివృద్ధి కార్యములకై వినియోగించుచో ఎంతో లాభముండునని పేరేచెప్పనక్కరలేదు. పేరుకలు, వినోదములతో కాలము గడుపు జనులకు ఆహ్లాదకరమైన కార్యకలాపాలతో ఆకర్షించి, వారిదృష్టిని చదువులవైపుకు విజ్ఞానమువైపుకు మరల్చుటకు యీనమయి మంతైన తగియున్నది. దీనికిగమనించియే ఆంధ్ర దేశ గ్రంథాలయ సంఘము వారు నందన సంవత్సరమునుండి వసంతోత్సవముల నిర్వహణమును ప్రోత్సహించుచున్నారు.

ఉద్దేశాలు

గ్రంథాలయ పాఠకత్వం, పయోజన విద్యా ప్రచార ఆవశ్యకతలను సూచి ప్రజలలో బాగా ప్రబోధం చేయడం, వరైన పాఠులలో గ్రంథాలయాలను, పఠనకుంది రాలను, పయోజన విద్యా కేంద్రాలను స్థాపించడం, లోగడ యేర్పడిన యీసంస్థలు చక్కగా పనిచేయునట్లు తోడ్పడడం, వీని నిర్వహణకు కావలసిన వివిధ సాధనాలను సేకరించడం, మూలబడినవానిని పునరుద్ధరించడం, ఆంధ్ర దేశంలో పయోజన విద్యావ్యాప్తికి, గ్రంథాలయోద్యమ ప్రచారానికి మూల విరాటుగనున్న, ఆంధ్ర దేశ గ్రంథాలయ సంఘానికి, స్థానిక గ్రంథాలయాలకు, పఠనాలయాలకు, పయోజన విద్యా కుంది రాలకు జీవాన్ని చేకూర్చడం వసంతోత్సవాల ఆశయం.

సాధనాలు

పోటీలు, ఉపన్యాసాలు, ప్రదర్శనలు, పోటీలు, సన్మానాలు, ప్రారంభ ప్రవేశోత్సవాలు, వార్షికోత్సవాలు, గోడప తికలు (పోస్టర్లు) కరపత్రములు, చిరుపొత్తములు, నివేదికలు పుస్తకాల జాబితాలు యీ కార్యక్రమంలో ప్రముఖ సాధనలు.

'ఆంధ్రదేశ గ్రంథాలయ వసంతోత్సవాలు' అనే శీర్షికను పాఠకులు చదువుకొని గుడ్డపై చక్కగా వ్రాయించి దీనిని పట్టుకొని ముందు భాగంలో వీధులెంట యీరువుపు నడవవుండేగా తక్కినవారు వీరిని వెనుక వారు లాగి గ్రంథాలయ పయోజనవిద్యా గీతాలు పాడుకొంటూ పూరుచుట్టూ తిరిగి రావలెను. గ్రంథాలయ పయోజన విద్యల సుగ్గడించు నినాదాలు కలిగిన అట్టలను పోలీగింపులో నడుచువారు అందరికీ కనబడునట్లు పట్టుకొనవలెను. కూడలి స్థానాలలో గీతములనాపి నినాదముల నిచ్చుచుండవలెను. సరస్వతీ పటమును ఇండిపైన ఉంచిగాని, మందిరములో నలంకరించి మనుష్యులు పాడినాగాని పోలీగింపు వెనుక భాగమున తీసికొని రావచ్చును. పోలీగింపు సమయమున పాడుచున్న గ్రంథాలయ గీతాలు (సంపాదకులు, పాతూరి నాగభూషణం, ప్రకాశకులు: ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘము, వెలరు. 1-0-0) లోని గేయాలు దక్కగ తనికివచ్చును. నినాదాలను స్థానికముగ వ్రాసుకోవచ్చును. లేదా ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘమునకు వ్రాసి తెప్పించుకోవచ్చును.

వసంతోత్సవాల సందర్భంలో ఏర్పాటుచేసే ఉపన్యాసాలు ప్రజలకు గ్రంథాలయోద్యమాన్ని గురించి, పయోజనవిద్యా ప్రచారమునకు సంబంధించి ఉండవలెను. వివిధ దేశాలలోను, జనపదంలో వివిధ రాష్ట్రాలలోను యీ రెండు ఉద్యమాలు ఏ విధంగా నడుచుచున్నదీ, సంఘానికీ వ్యక్తికీ గ్రంథాలయాలు, పఠనాలయాలు, పయోజన విద్యాసంస్థలు ఏ విధంగా ఉపయోగపడేది ప్రజల విజ్ఞానం గ్రంథాలయాలద్వారా దేశదేశాలలోని ప్రజలకెట్లు అందుచున్నదీ, దేశాభివృద్ధికి యీ సంస్థ పట్టుకయోగించుచునదీ, స్థానికంగావున్న గ్రంథాలయాలు అభివృద్ధి ప్రణాళికతో ఏవిధంగా తోడుపడునదీ, దానిని పోషించుకొని వారెట్లు అభివృద్ధికి రాదగునదీ, వున్నకాల విశిష్టత, పఠనకుంది రాలకు సంబంధించి సంగతులు గూర్చి వక్తలుపన్యసించవలెను. ఉపన్యాసాలను ఆకర్షణంతంగా చేయుటానికి పెద్దపెద్ద చార్టులు, న్యూజీకలాంటరు, వీని మా ప్రొజెక్టరు దక్కగాఉ పయోగించుట.

చదువనేర్చిన వారికి, చదువురాని వారికి కూడ సమానంగా ఉపయోగించే సాధనాలు ప్రదర్శనాలు. చెవితోవిన్న ఉపన్యాసం కంటె కంటితోచూచిన ప్రదర్శనం జనానికి బాగా మనసు కెక్కుతుంది. పాఠ్యపుస్తకాలం ప్రోపకముంటుంది. కనుక ప్రచార కార్యక్రమంలో ఉపన్యాసంకంటె ప్రదర్శనం మేలుకరమైన సాధనం. వసంతోత్సవాలసందర్భంలో ఏర్పాటు చేసే ప్రదర్శనాలలో స్థానిక గ్రంథాలయాలలోని అనేకానేక గ్రంథాలను, దేశపటాలను, ప్రసిద్ధకవులు, రచయితలు, దేశభక్తులు, కళాకారుల చాయాచిత్రాలను, పేరుబడ్డ పెద్ద పెద్ద గ్రంథాలయాలను, గ్రంథాలయాల స్త్రీ, బాల, అనాకీ, ప్రచార, సంచార మున్నగు వివిధ శాఖలను, గ్రంథాలయ సేవకులను, పటములను, ప్రదర్శనములోని వివిధ దేశాలను, మనదేశంలోని వివిధ రాష్ట్రాలను, మనరాష్ట్రంలోని వివిధ రాష్ట్రాలను, మనరాష్ట్రంలోని వివిధ జిల్లాలను, తాలూకాలను గ్రంథాలయ స్థితిగతులను తెలుపు అంకెల చార్టులను, గ్రంథాలయ భవనాల ప్లానులను, ఆంధ్ర దేశ గ్రంథాలయ సంఘము యొక్క వివిధ కార్యకలాపాలనుగూర్చిన చార్టులను, వివిధ ప్రదర్శనాలను, ప్రజల దైనందిన జీవితంలో నన్నిహిత సంబంధంగల వ్యవసాయ, ఆరోగ్య పశుసౌర్యాది శాఖలకు చెందిన పుస్తకాలు, పత్రికలు, చిత్రపటాలు చార్టులు, కరపత్రములు మొదలైన వాఙ్మయమును, విజ్ఞాన ప్రచారానికి ఉపయోగించే ఇతర సామగ్రి, పరికరములు మొదలైనవి ప్రదర్శనలో వుండుట కుండవలెను. ఇవన్నీ సాధ్యమైనంగా స్థానికంగా కరపత్రములు ప్రచురించవలెను. ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘ సమావేశ విజ్ఞప్తిపత్రికలు, సభ్యత్వ ఫారాలు కోరినవారికి పంపబడును.

ఆంధ్రరాష్ట్రంలోని గ్రామ పంచాయతులు మునిసిపాలిటీలు, జిల్లాబోర్డులు సంఘసభ్యులుగా చేరి సంఘ కార్యదర్శి వందా చెల్లించుటకు ప్రయత్నించుట అవసరమున్నది. విశాలాంధ్ర లోని ప్రతి గ్రంథాలయము యొక్క సభ్యత్వము పొందినట్లయితే వందా చెల్లించుట కెట్టి ఆక్షేపణ లేదు. ముఖ్యముగా ఆంధ్రరాష్ట్రంలోని గ్రంథాలయాలలో ప్రత్యేకించి ఆదోనం జాంబనపల్లి, చిలకలూరిపేట, సంఘ సభ్యులుగా చేరి సంఘ కార్యదర్శి వందా చెల్లించి 'గ్రంథాలయ స్వాధ్యాయ' పంచాంగాలు కొనవచ్చును. దీని మూలంగా సంఘ సంస్థలకు సంఘ సభ్యత్వంతోడ సంబంధించిన సమాచారము తెలియవచ్చును. ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘ సమావేశ విజ్ఞప్తిపత్రికలు, సభ్యత్వ ఫారాలు కోరినవారికి పంపబడును.

కార్యదర్శి ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘము పల్లపట్ల కృష్ణాజిల్లా చిరునామాకు ముందు వ్రాసి అవసరమైన పరికరాలను తెప్పించుకోనవచ్చును. నందేశాలకు సంబంధించిన సమాచారము తెలుపవచ్చును. దీని మరుసటి ప్రతిపాదిక కార్యక్రమాల వివరాలనెప్పటికప్పుడు సంగ్రహంగా దినపత్రికలకు (తెలుగు ఇంగ్లీషు) పంపుచూ, పూర్తి నివేదికలను ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘమునకు పంపవలెయును. ఈ విషయమై యువ్వరుగాని అశ్రద్ధ చేయరాదు. ఈ క్రమము ఉద్యమవ్యాప్తికి మిగుల సహకరించును. స్థానికగ్రంథాలయాలకు నూతన శోభను ప్రసాదించును. ఈ శిక్షణాలు దేశవ్యాప్తంగా జరిగి ప్రైవ సూచించిన కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహింపబడినవారు గ్రంథాలయోద్యమం ఎంతో అభివృద్ధిచెందును.

ఈత పోటీలో మహిళల రికార్డు

జేటోనాబీచ్, ఏప్రిల్ 9

అమెరికా స్త్రీల ఈత జాతీయంలో 100 గజాల ఈతలో కెలుపొందిన 20 సంవత్సరాల పుర్రూ విశ్వవిద్యాలయ విద్యార్థిని మరియు రోలీ ఆందరికీ గొప్ప ఆశ్చర్యాన్ని కలిగించినది. ఆమె ఒక నిమిషం 1 సెకండ్లలో 100 గజాలను ఈదినది.

250 గజాల ఈతలో [illegible] 3 నిమిషాల 30 సెకండ్ల [illegible] పూర్తి, తన విజయం సాధించినది.

నేటి రాత్రి నేటి రాత్రి
హెచ్.యమ్. రెడ్డి వారి గొప్ప కానుక
రోహిణి వారి
బేదల ఆస్తి
(తెలుగు)

తారలు: జగ్గయ్య, గుమ్మడి వెంకటేశ్వరరావు, రాజనాల, రమణారెడ్డి, జానకి, హేమలత, చంద్రకుమారి, సూర్యకాంతము, బేబిగిరిజ మొ॥
చిత్ర రహత్ మార్కండేయ
సికింద్రాబాదు. హయిద్రాబాదు. వరంగల్.
నేడు 3 ఆటలు:- 2-30, 6-15, 9-30 గం॥
(Cima) పూర్ణా రిలీజ్.

మధురమైన రుచి, నాణ్యమైన రకము.
పూర్తి నిటమినులతో
కూడినవి
చాలా చౌకధర.
ఎల్లప్పుడు, మాగ్లాస్ బిస్కట్లను వాడండి.
బి. కృష్ణా బిస్కట్సు వర్క్స్.
ఎ/11. ముషీరాబాద్ రోడ్: హైదరాబాద్. (ద)
A. A

నేటి రాత్రి నేటి రాత్రి
4 వ మహత్తర వారం
వక్కి రాజా స్టూడియో వారి
'ఆజాద్'


తారలు:- దిలీప్‌కుమార్, మీనాకుమారి, ఓంప్రకాశ్; ప్రాణ్, రాజ్ మెహ్రా, బద్రీప్రసాద్, నాజిర్, సమ్మి.
ప్రభాత్ హయిద్రాబాదు ప్లాజా సికింద్రాబాద్
Cima. రాజశ్రీ రిలీజ్.

నేటిరాత్రి 3 వ వారం నేటిరాత్రి

షేక్ ముక్త్యార్స్ వారి

“ మంగు ”

తారలు: షేక్ ముక్త్యారు, నిగారు, ముఖరి, అన్వారి, శీలరమణి

జమ్‌షుద్ మహల్ హయిద్రాబాదు.

మనోహర్ సికింద్రాబాదు.

నేడు 3 ఆటలు: 330, 630, 930 గం॥

శ్రీ సి. నీకాల్పొరేషన్ రిలీజ్.

Trupix.

నేటిరాత్రి 6 వ వారము నేటిరాత్రి

వాహినీ వారి

‘ బంగారు పాప ’

సాగర్ ప్యారమౌంట్

హైద్రాబాదు. సికింద్రాబాదు.

నేటిరాత్రి నేటిరాత్రి

మాస్ ఫిలిం స్టూడియో వారి

‘ పద్మా ’

కొంపవన్నె పుష్పము (లాల్ ఫూల్) చనిపోయిన రాజకుమార్తె. ఏడుగురు తమ్ముళ్లు; రష్యా ఇండియామధ్య ఫుట్‌బాల్ పందెము

అశోక్ హైదరాబాదు.

ఎ. బి. యస్. డి. రిలీజ్.

Trupix.

యు. ఎన్. ధేబర్

అజ్మీర్, ఏప్రిల్, 8

అజ్మీర్ రాష్ట్రాన్ని రెండురోజుల పాటు పర్యటించుటకై కాంగ్రెస్ అధ్యక్షులు యు. ఎన్. ఢేబర్ నేడు ఇక్కడికి వచ్చారు. అజ్మీర్ ప్రజలు వారికి ఘనస్వాగత మిచ్చారు.

(యు. పి. ఐ)

ప్రజలకు శుభ వార్త

సమస్త నేత్ర జబ్బులకు అనగా కండ్ల ఎఱుపు, మంట, నీరుకారుట, పువ్వు, దూరము లేక దగ్గర చూపుతగ్గుట, మొ॥ వ్యాధులకు హైదరాబాదు స్టేటు ప్రఖ్యాత కంటివైద్యులు డా॥ లుఖ్మాకారిని ఇప్పుడు వారి నూతన ప్రదర్శనశాల జనతా ఆప్టిషన్సు యందు సంప్రదింపుడు. దీనికి మే 1 వ తేది 1954 న హాయిదరాబాదు ప్రభుత్వ గౌ॥ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగారిచే ప్రారంభోత్సవము చేయబడెను. సరియైన విలాసమును జ్ఞాపక ముంచుకొనుడు.

హెడ్డాఫీసు

జనతా ఆప్టిషన్

ఇక్కడ

డాక్టర్ లుఖ్మాకారు గారు ప్రత్యేకించి పరీక్షించెదరు.

(న్యూ వసంత్ విహార్ ఎదుట)

నిజాంపాహిరోడ్,

హయిదరాబాదు-[ద]

నోటు:- మా ప్రదర్శనశాలకు వచ్చునపుడు డాక్టర్ లుఖ్మాకా అను బోర్డును చూచి రాగలరు.

నేటిరాత్రి 4 వ వారము నేటిరాత్రి

ఫిల్మిస్థాన్ వారి

“ నాగిన్ ”

తారలు:- వైజయంతిమాల, ప్రదీప్‌కుమార్ జీవన్, సుబారక్.

దిల్‌షాద్

హయిద్రాబాదు.

ఫిల్మిస్థాన్ డిస్ట్రిబ్యూటర్సు (ఇండియా) లిమిటెడ్ బెంగుళూరు.

యు. ఎస్. రాయబారి కూపర్

భారతాధ్యక్షునికి అధికార పత్రాల సమర్పణ

కొత్తఢిల్లీ ఏప్రిల్ 9

తమ స్వాతంత్ర్యాన్ని ప్రజాస్వామిక సంస్థలను సంఘటితం చేసుకొనడంలో భారత నాయకులు ప్రజలు సాధించిన అద్భుత విజయాల అమెరికన్ ప్రజలు, ప్రభుత్వము గ్రహించినట్లు భారతదేశంలోని యు. ఎస్. రాయబారి మిస్టర్ కూపర్ నేడు ఇక్కడ పేర్కొన్నారు.

భారతాధ్యక్షులు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్‌కు తన అధికార పత్రాల సమర్పిస్తూ మిస్టర్ కూపర్ ఇక్కడ ప్రాతిపదిక విశ్వాసాలు, ఆశలు ఆశయాలు గల భారతదేశంలో రాయబారిగా పనిచేయుటకు సంతోషిస్తున్నానని యునైటెడ్ స్టేట్సు మరియు భారతదేశ విశ్వాసాలు చాలావరకు కలుస్తున్నాయని ఈ రెండు విప్లవాల వల్లనే పునర్నిర్మాణాన్ని పొంది పునరుజ్జీవనాన్ని సాధించుకొన్నవని అన్నారు.

అన్నిదేశాలు శాంతికొరకు న్యాయముకొరకు పోరాడుతున్నవని అన్నారు.

డాక్టర్ ప్రసాద్ సమాధానమిస్తూ ఉభయదేశాల ప్రజలు మరియు ఇతర జాతులు నేడు శాంతిని కోరుతున్నదని పెక్కు ఉదాహరణలను కలిగి ఉన్నవని భారత స్వాతంత్ర్యోద్యమం అహింసా యుతంగా దురాక్రమణకు వ్యతిరేకంగా పాటించినదని ఈ పోరాటం కుండ ముందుతరాలవారు నేర్చుకొనవలసినది చాలాకలదని ఇందుకు మహాత్మాగాంధికి అంతా బ్రిటిషులు తెలుపాలని వారిని కీర్తించాలని అన్నారు.

[యు. పి. ఐ.]

గ్రామీణ పరపతి సౌకర్యాల

ముఖ్యమైన మార్పులకై ఢిల్లీలో సహకార కార్యదర్శులు రిజిస్ట్రార్ల సమావేశం

కొత్తఢిల్లీ, ఏప్రిల్ 9

గ్రామీణ పరపతి సౌకర్యాల విస్తరించడంకూర్చి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు తీసుకొనవలసిన చర్యలకూర్చి ఆలోచించుటకు భారత ప్రభుత్వం ఈనెల 14, 15 తేదీలలో సహకార సంస్థల రిజిస్ట్రార్లు రాష్ట్ర సహకార శాఖల కార్యదర్శుల సమావేశాన్ని కలి ఆహ్వానించినది.

గ్రామీణ పరపతి సౌకర్యాలకూర్చి రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా చేసిన సర్వే అది సమర్పించిన నివేదిక ఈ పరపతి వ్యవస్థలో పెద్దపెట్టున మార్పులకు సహకార సంఘముల అభివృద్ధికి గ్రామీణ గృహాల నిర్మాణానికి సహకార పద్ధతులపై మార్కెటింగ్ సౌకర్యాల విస్తరీకరణకు సిఫారసులచేస్తున్నది. ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో ఈ ప్రతిపాదనలకు ఎక్కువ ప్రాధాన్యంఇవ్వవలసినదని చెప్పబడుచున్నది.

ఢిల్లీలో 14, 15 తేదీలలో జరుగబోయే సమావేశంలో రిజర్వుబ్యాంకు యొక్క ఈ నివేదిక అందలి సిఫారసులు ప్రధాన చర్చనీయాంశాలుగా ఉంటుంది. ఈనెల 16న ఢిల్లీలో రాష్ట్ర సహకార సంస్థల సమావేశంకూడా ఏర్పాటుచేయబడగలదు. (యు-పి-ఐ)

సముద్ర కస్టమ్సు బిల్లు

14 వ క్లాజుపై చర్చ తర్వాత వాయిదా

కొత్తఢిల్లీ, ఏప్రిల్ 9

ప్రత్యక్ష ప్రయోజనాలకు సంబంధించిన 14వ క్లాజుపై తీవ్ర చర్చ జరిగిన తదనంతరం సముద్రపు కస్టమ్సు (సవరణ) బిల్లుకు లోకసభ నేడు వాయిదా వేసినది.

1878వ సంవత్సరపు సముద్రపు కస్టమ్సు చట్టము రాయితీలు మరికొంత సవరించుటకై లైసెన్సు పద్ధతిని ప్రవేశపెట్టుచున్నది.

షెడ్యూలుపైముక్కన్నా ఈబిల్లుపై నేడు ఎక్కువ కాలము పట్టినది. ఇందు పల్లకరించిన అధికార బిల్లు చర్చ మీద అవరోధ మేర్పడినది. ఈ 14 వ క్లాజులో కొంత మార్పు అవసరమై ఉన్నందున ఈబిల్లుపైచర్చ వాయిదా వేయబడినది. ఇప్పటి అక్రమంగా తేబడిన వస్తువులను పట్టుకొనిన అని అక్రమంగా తేబడినవని నిరూపించుటకు ప్రస్తుత కానూనులోకొన్ని సాంకేతికమైన ఇబ్బందులు కలవు. ఈ బిల్లు ద్వారా ఆ ఇబ్బందులు తొలగింపబడగలవు. (యు.పి.ఐ.)

గోవా సంఘటనలు

మిబన్‌లాలు నక్సేనా వాయిదా తీర్మానం త్రోసివేత

కొత్తఢిల్లి, ఏప్రిల్ 9

శ్రీమతి సుధా జోషి మరియు మరికొందరు భారత జాతీయులపై గోవన్ అధికారులు చేసిన అత్యాచారాలను, జాతీయ అవమానాన్ని ప్రభుత్వం నిరోధించడంలో విఫలమైనదని శ్రీ మిబన్‌లాల్ నక్సేనా (స్వతంత్ర) ప్రతిపాదించిన వాయిదా తీర్మానం నేడు లోకసభలో త్రోసివేయబడినది.

స్పీకర్ ఈ సంఘటనలో భారత దేశపు ఆవలి ప్రాంతంలో జరిగినదని దీనికి భారతప్రభుత్వం బాధ్యతవహించలేదని గోవా విముక్తి పోరాటం ఇంకా సాగుతున్నదని అభివృద్ధికరంగా ఉన్నదని అందువల్ల ఈ ప్రతిపాదన చర్చనీయం కాదని అన్నారు. నక్సేనాకు ఈ విషయమై సమాచారం కావలసిన స్వల్ప వ్యవధి ప్రశ్నను వారు వేయవచ్చునని అన్నారు. విదేశాంగ వ్యవహారాల మంత్రితో సంప్రదించవచ్చునని మావలంకర్ అన్నారు.

స్థానికవార్తలు

అఖిల హయిద్రాబాద్ షెడ్యూల్డు పూర్వసేవక తెగలు షెడ్యూల్డు కులములు ఇతర వెనకబడిన తెగలవారల సభ ఆహ్వాన సమితి అధ్యక్షులు బొజ్జాంజనరసింహులు ఏప్రిల్ 10 సాయంత్రం 4 గంటలకు ఆహ్వాన సమితి సభ్యులను కాచిగూడాలో, హయిదరాబాద్ వెనకబడిన తెగలవారల సంఘ కార్యాలయంలో ఆహ్వానించారు. ఇదే సంఘ కార్యకర్తల తొలి సమావేశం ఏప్రిల్ 14వ తేదీ సాయంత్రం 5-30 గంటలకు వై.డబ్ల్యు.సి.ఎ. బొగ్గులకుంటలోని శాంతి నివాస్‌లో జరుగుతుంది. [ఎ-ఎన్ ఎస్]

ఏవార్డు కాంగ్రెస్ వర్కర్ల సమావేశం ఏప్రిల్ 10వ తేదీన సాయంత్రం ఆరుగంటలకు కె. వి. వి. నరసింహాచార్యులు అధ్యక్షతనజరుగుతుంది. ముఖ్యులు తి రామకృష్ణరావు, హోంమంత్రి బిందూ, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు కె. వి. నరసింగరావు నగర కాంగ్రెస్ అధ్యక్షులు వాసుదేవ నాయక్ ఈ సమావేశంలో మాట్లాడుతారు. (ఎ-ఎన్-5)

శ్రీ కన్యకా కళాక్షేత్రం వారు ఈఉదయం 9గం॥కు హయిదరాబాద్ సాగర్‌లో శ్రీ భట్టిలోలు జయరామారావుగారు ప్రాచీన సంగీత నృత్య పాత్రధారులగల భక్తజయదేవ నాటకాన్ని శ్రీకల్వనూర్యనారాయణగుప్త గారి అధ్యక్షతన ప్రదర్శిస్తున్నారు.

భారతప్రభుత్వపు ఆహార, వ్యవసాయశాఖల మంత్రి కార్యాలయము

హైదరాబాదు-(ద) శుష్కప్రదేశ ఆంధ్రరాష్ట్రములలో సెంట్రల్ రిజర్వ్ డిపోలనుండి ధాన్యము/బియ్యము కొనుటకుగాను టెండర్లు పిలువబడుచున్నవి. ఈ టెండర్లు హైదరాబాదు-(ద) సైఫాబాదులో గ్రీన్ హౌస్ భవనములోనున్న రీజనల్ డైరెక్టరు (ఆహారము) సెంట్రల్ రీజియన్ వారి కార్యాలయమునకు 14-4-1955 తేదీవరకు నియమిత టెండరుఫారము మీద అందచేయబడును. ఈ నియమిత ఫారము రెండు రూపాయలకు వారి కార్యాలయము నుండి కొనగలరు. ఈ పైకము వాపసుయివ్వబడదు.

Ac. 504 (1)

రాబోవు మార్పు

బసంత్ వారి

‘ డాకు ’

తారలు

శశికళా, మెమ్మికపూర్, అన్వర్, కుల్‌దీప్.

అశోక్ టాకీస్

[Trupix] హైద్రాబాదు.

పెండ్లిండకొరకు

For Quality Fabrics Shop at SARIES A SPECIALITY VIJAY SALES Emporium 1st FLOOR, KARGHANG BLDG. SULTAN BAZAR. HYDERABAD D.N.

వేచియుండుడు

మిస్టర్ అండ్ మిసెస్

“ 55 ”

మీ అభిమాన థియేటర్లలో

హౌస్‌ఫుల్ పిక్చర్స్‌రిలీజ్

Trupix.

నేటిరాత్రి 6 వ సంయుక్త వారము నేటిరాత్రి

కమల్ హయిద్రాబాదు. ప్యారడైజ్ సికింద్రాబాదు.

Trupix చమియా విడుదల.

14-4-1955 (గురువారం) బ్రహ్మాండమైన విడుదల.

గ్రామస్తుల చరిత్ర స్పష్టముగా యిందు చూపబడినది.

...సారథి చిత్రం...

రోజులు మారాయి

(తెలుగు)

తారలు:- నాగేశ్వరరావు, రేలంగి, సి. యస్. ఆర్, జానకి, అమ్మాజి, హేమలత, నరసింహారావు.

నిర్మాతలు:- సి. బి. ఆర్. ప్రసాద్. దర్శకత్వం:- తాపీ చాణిక్య. సంగీతము:- కోనరాజు రాఘవయ్య.

ఒకే పర్యాయము:-

దీపక్ మహల్ హయిద్రాబాదు. Cima ఆల్ ఇండియా ఫిలిం కార్పొరేషన్ రిలీజ్.

రాజేశ్వర్ సికింద్రాబాదు.

రాజరాజేశ్వరి వరంగల్.

పోషకులకు ఒక గమనిక:- తెలుగు చిత్రము హయిద్రాబాదులో దీపక్ మహల్ యందు పెద్ద తెరమీద మొదటి పర్యాయము చూపబడుచున్నది.

ADOPTED PRINTED AND PUBLISHED BY K. BAROTHAM REDDY M.A., FOR THE GOLKONDA PUBLICATIONS LTD., AT GOLKONDA PRESS, HYDERABAD.